


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 163 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 03 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-



# మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

## - లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరపున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క
- అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకు-న్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ....

2



# బోనాలను గతంలో పట్టించుకోలేదు..

## కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా : కేటీఆర్



- సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్
- గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ
- కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి
- వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** నేడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపి కను అంద జేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనా లు కులాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ అని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో బోనాల పండు గను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్ర పండుగగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా..

2

# రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'? ఆగస్టు 5న కీలక నిర్ణయం



- రాజకీయ ప్రవేశంపై నిర్ణయం తీసుకోనున్న కాక్రోచ్ జనతా పార్టీ
- ఆగస్టు 5న అభిజీత్ దీప్కే నివాసంలో కీలక కోర్ కమిటీ సమావేశం
- నీట్ పేపర్ లీక్ నిరసనల విజయంతో ఉద్యమ సంస్థపై పెరిగిన అంచనాలు
- ఉద్యమంగానే కొనసాగాలా లేక పార్టీ పెట్టాలా అనే దానిపై స్పష్టత
- సమావేశం తర్వాత మీడియాకు వివరాలు వెల్లడించనున్న అభిజీత్ దీప్కే

2

# బోరబండలో కారు బీభత్సం.. మైనర్ బాలుడి డ్రైవింగ్.. ఇద్దరికి తీవ్ర గాయాలు

- హైదరాబాద్ బోరబండలో కారుతో మైనర్ బీభత్సం
- ఏడు బైక్‌లను ఢీకొట్టి, ఇద్దరిపైకి దూసుకెళ్లిన వాహనం
- ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు, కారు కింద నలిగి పోయిన వైనం
- పారిపోయేందుకు యత్నించిన మైనర్‌ను పట్టుకున్న స్థానికులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఆదివారం ఓ మైనర్ బాలుడు లైసెన్స్ లేకుండా కారు నడిపి బీభత్సం సృష్టించాడు. బోరబండ ప్రాంతంలో మారుతి బాలెనో కారుపై నియంత్రణ కోల్పోయి, మొదట పార్కింగ్ చేసి ఉన్న ఏడు ద్విచక్రవాహనాలను ఢీకొట్టాడు. అనంతరం చర్చికి వెళుతున్న ఇద్దరు సోదరులు ప్రయాణిస్తున్న బైక్‌పైకి కారును దూసుకెళ్లడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదమంతా అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యింది. కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న రాజ్ కుమార్ (60), ప్రభాకర్(55) అనే సోదరులు కిందపడి పోయారు. ఈ ఘటనలో ప్రభాకర్‌కు స్వల్ప గాయాలు కాగా, రాజ్ కుమార్...

2

# దేశంలో రుతుపవనాల వింత పోకడ..

## - ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత..!

- దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు
- జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు
- పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం
- ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ

2



# పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి లక్ష్యంగా ఉగ్రకుట్ర

- పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాది హమీమ్ మండల్ అరెస్ట్
- హనీట్రాప్ ద్వారా సమాచారం సేకరించిన ఉగ్రవాది ప్రియురాలు అర్పితా సర్కార్
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అల్లర్లు సృష్టించేందుకు పథకం
- మంత్రి కుమారుడిని కిడ్నాప్ చేసి డబ్బు డిమాండ్ చేయాలని కూడా ప్లాన్

2



నేటి శుభోదయ
సోమవారం | హైదరాబాద్
03 - 08 - 2026
www.netisubhodaya.com



## మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

**మొదటిపేజీ తరువాయి..** అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బోనాలను గతంలో పట్టించుకోలేదు..

### కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా : కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..** కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గుడికి రూ.25 కోట్లు కేటాయించి, పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేటీఆర్ చెప్పారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బోరబండలో కారు బీభత్సం.. మైనర్ బాలుడి డ్రైవింగ్.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**మొదటిపేజీ తరువాయి..** కారు కింద చిక్కుకుపోయారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి పరుగెత్తుకొచ్చి, కారును పైకి లేపి అతడిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ వేర్వేరు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన తర్వాత ఆ 17 ఏళ్ల బాలుడు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే, స్థానికులు అతడిని వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో స్థానికులు బాలుడిపై దాడి చేసినట్టు కూడా తెలుస్తోంది. కారు వాషింగ్ చేసిన తర్వాత తాళాలు అందులోనే ఉండటంతో, బాలుడు సరదాగా డ్రైవింగ్ కోసం కారును బయటకు తీసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రియురాలితో కలిసి శ్రీవారిని దర్శించుకున్న హార్దిక్ పాండ్యా..

### గుండుతో కొత్త లుక్



**నేటి శుభోదయ, తిరుమల :** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నాడు. తన ప్రియురాలు మహికా శర్మతో కలిసి ఈరోజు వేకువజామున ఆలయానికి చేరుకున్న పాండ్యా, స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పాండ్యా తన మొక్కు చెల్లించుకుంటూ శ్రీవారికి తలనీలాలు సమర్పించాడు. సంప్రదాయ తెల్ల కుర్తా–పైజామా ధరించి, గుండుతో ఉన్న హార్దిక్ పాండ్యా పూర్తిగా కొత్త రూపంలో కనిపించాడు. తిరుమల పురవీధుల్లో అతడిని చూసిన అభిమానులు, భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. తిరుమల క్షేత్రంలో తలనీలాలు సమర్పించడం భక్తికి చిహ్నంగా, ముఖ్యమైన మొక్కుగా భక్తులు భావిస్తారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు హార్దిక్ పాండ్యా, మహికా శర్మలకు వేదాశీర్వచనాలు అందించారు. ఆ తర్వాత వారికి స్వామివారి తీర్థప్రసాదాలను, పట్టువస్త్రాలను అందజేశారు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'? ఆగస్టు 5న కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..** ఆన్‌లైన్ వేదికగా యువతను సమీకరించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఇప్పుడు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాజకీయాల్లోకి ప్రవేశించాలా, లేక ఉద్యమ సంస్థగానే కొనసాగాలా అనే అంశంపై ఆగస్టు 5న తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకుడు, జెన్–జీ ఐకాన్‌గా గుర్తింపు పొందిన అభిజీత్ దీప్కే తన నివాసంలో కోర్ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నారని విశ్వసనీయ వర్గాలు ఆదివారం తెలిపాయి. వివిధ రాష్ట్రాల్లోని మద్దతుదారుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నారు. సమావేశం ముగిసిన తర్వాత అభిజీత్ దీప్కే మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తారని పార్టీకి చెందిన ఒక ప్రతినిధి తెలిపారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిర్వహించిన నిరసన విజయవంతం కావడం, దాని ఫలితంగా అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో ఈ ఉద్యమ సంస్థపై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే, విద్యార్థులు, యువత సమస్యలపై స్పందించే 'రెస్పాన్స్ గ్రూప్'గానే సీజేపీని కొనసాగిస్తామని అభిజీత్ గతంలోనే స్పష్టం చేశారు. శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతులకే కట్టుబడి ఉంటామని, ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా మారబోమని, ఏ పార్టీలోనూ విలీనం కాబోమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 5న జరిగే సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను నిలబెట్టుకోవడం, విద్యా రంగంలో మార్పులకు చోదకశక్తిగా కొనసాగడం సీజేపీ ముందున్న అసలైన సవాలు అని విశ్లేషకులు భావిస్తున్నారు. సీజేపీ ఉద్యమం వెనుక బాహ్య శక్తుల పాత్ర ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అసంతృప్తి లేనిచోట ఇలాంటి ఉద్యమాలు పుట్టవని, కేవలం ఉన్న సమస్యలను విస్తృతం చేయగలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సీజేపీ వేగంగా విస్తరించిన తీరు, సోషల్ మీడియాలో వారి ప్రచారం, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం వంటివి... గత రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న నిరసన ఉద్యమాల నమూనాను ప్రతిబింబిస్తున్నాయని పరిశీలకులు పేర్కొంటున్నారు.

## దేశంలో రుతుపవనాల వింత పోకడ..

### - ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత..!

**మొదటిపేజీ తరువాయి..** దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్శాట్–3డీఎస్ ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా కళ్లకు కడుతున్నాయి. వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా–సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం ని ర్మలంగా కనిపిస్తోంది. ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారత దేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40–100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి లక్ష్యంగా ఉగ్రకుట్ర

**మొదటిపేజీ తరువాయి..** పశ్చిమ బెంగాల్‌లో సంచలనం సృష్టించిన భారీ ఉగ్రవాద కుట్రను 'స్పెషల్ టాస్క్ ఫోర్స్' (ఎస్టీఎఫ్) అధికారులు భగ్నం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారిని లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో అలజడి సృష్టించేందుకు పథకం పన్నిన ఉగ్రవాదిని అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (JeM) ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న హమీమ్ మండల్‌ను రెండు రోజుల క్రితం పూర్వ బర్ధమాన్ జిల్లాలో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్టీఎఫ్ వెల్లడించింది. ఈ కేసు విచారణలో భాగంగా హమీమ్ ప్రియురాలు అర్పితా సర్కార్‌ను కూడా జార్ఖండ్‌లో అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలోకి పోలీసు యూనిఫాంలో చొరబడి, గందరగోళం సృష్టించాలని హమీమ్ మండల్‌కు పాకిస్థాన్‌లోని అతని హ్యాండ్లర్ల నుంచి ఆదేశాలు అందాయని ఎస్టీఎఫ్ ఐజీ గౌరవ్ శర్మ మీడియా సమావేశంలో తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి సువేందు అధికారి కదలికలపై నిఘా పెట్టాలని, ఆయనకు భద్రత తక్కువగా ఉండే ప్రదేశాల సమాచారాన్ని సేకరించాలని కూడా అతనికి సూచించినట్లు ఐజీ వివరించారు. "ముఖ్యమంత్రి వారి లక్ష్యాల్లో ఒకరు. ఆయనపై దాడి చేసేందుకు అనువైన సమయం కోసం చూస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు.. ఈ కుట్రలో హమీమ్ ప్రియురాలు అర్పితా సర్కార్ పాత్ర కూడా కీలకమని అధికారులు గుర్తించారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులను అర్పిత హనీట్రాప్ చేసి, వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టి హమీమ్‌కు చేరవేసేదని తేలింది. వీరిద్దరూ కలిసి రాష్ట్ర మంత్రి ఉమేష్ రే కుమారుడిని కిడ్నాప్ చేసి, డబ్బు డిమాండ్ చేయాలని కూడా పథకం పన్నినట్లు విచారణలో బయటపడింది. పాకిస్థాన్‌కు చెందిన షాజాద్ భట్టి గ్యాంగ్‌తో సంబంధమున్న హ్యాండ్లర్ల ఆదేశాల మేరకే వీరు పనిచేస్తున్నారని అధికారులు నిర్ధారించారు. అర్పిత వాట్సాప్ చాట్‌లలో పాకిస్థాన్‌తో ఉన్న సంబంధాలు బయటపడ్డాయి. హమీమ్, అర్పిత నుంచి యూకే, మెక్సికో దేశాలకు చెందిన అంతర్జాతీయ సిమ్ కార్డులను ఎస్టీఎఫ్ స్వాధీనం చేసుకుంది. ఈ సిమ్‌లను ఉపయోగించి తమ పాకిస్థానీ హ్యాండ్లర్లు, స్లీపర్ సెల్స్‌తో ఎన్‌క్రిప్టెడ్ పద్ధతిలో సంభాషణలు జరిపినట్లు అనుమానిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారానే హమీమ్ ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై, పాక్ ఆపరేటివ్‌ల కోసం పనిచేయడం ప్రారంభించాడని దర్యాప్తులో తేలింది. 'రాణా', 'ఉజైర్', 'అబిద్ జాట్ 333', 'హమద్' అనే కోడ్ పేర్లతో ఉన్న హ్యాండ్లర్లు షాజాద్ భట్టి గ్యాంగ్‌కు చెందిన వారని అనుమానిస్తున్నారు. ఈ గ్యాంగ్ యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించడం, రిక్రూట్‌మెంట్లు, నార్కో–టెర్రర్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు ఆరోపణలున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన హమీమ్, అర్పిత నాలుగేళ్లుగా సంబంధంలో ఉన్నారు. హనీట్రాప్ కేసు దర్యాప్తులో భాగంగా అర్పిత సోషల్ మీడియా ఖాతాపై నిఘా పెట్టిన ఎస్టీఎఫ్‌కు హమీమ్ ఆచూకీ లభించింది. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, 14 రోజుల ఎస్టీఎఫ్ కస్టడీకి అనుమతించారు. ఈ ఉగ్రవాద నెట్‌వర్క్ ఎంతవరకు విస్తరించి ఉంది, ఇందులో ఇంకా ఎవరెవరు సభ్యులుగా ఉన్నారు, సరిహద్దు ఆవల ఉన్న సంబంధాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, కేసు సున్నితత్వం దృష్ట్యా మరిన్ని వివరాలు వెల్లడించలేమని సీనియర్ అధికారి తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరి వల్లే గ్రూప్స్ అభ్యర్థి వేణు ఆత్మహత్యాయత్నం : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆగ్రహం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్
- శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్
- మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, కొత్త లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు అనే యువకుడు గత ఐదు సంవత్సరాలుగా గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ప్రభుత్వం ఒకే ఒక్క గ్రూప్ నోటిఫికేషన్ ఇచ్చి, ఇప్పటి వరకు వేరే ఏ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఖమ్మంలోని ప్రశాంతి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వేణును ఆదివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తదితర ముఖ్య నాయకులు పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. --- కాంగ్రెస్ మోసాలకు వేణు ఆవేదన నిదర్శనం "ఎన్నో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందనడానికి వేణు ఆత్మహత్యా ప్రయత్నమే ఉదాహరణ. ఆత్మహత్యాయత్నానికి ముందు వేణు ఒక లేఖ రాసి, తన బాధ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు చేరేలా సోషల్ మీడియాలో షేర్ చేయాలని నిరుద్యోగులను కోరడం కలచివేసింది. వేణు పరిస్థితి చూస్తుంటే కళ్లెంబడి నీళ్లు వస్తున్నాయి." --- ఓటు వేసి గెలిపిస్తే ద్రోహం చేశారు "వేణు తల్లి మానసిక వికలాంగురాలు, తండ్రి కల్లు గీత కార్మికుడు. ఎం.ఎస్సీ చదివిన వేణు ఉద్యోగం రాక, 'ఒక్క నోటిఫికేషన్ వచ్చింది, ఇక నాకు జీవితంలో ఉద్యోగం రాదు, కాంగ్రెస్ చెప్పింది మోసమని అర్థమైంది' అని రోదించాడు. గత ఎన్నికల్లో హైదరాబాద్ నుండి వచ్చి తన ఓటుతో పాటు కుటుంబ సభ్యుల ఓట్లు కూడా భట్టి విక్రమార్క గారికి, కాంగ్రెస్ పార్టీకి వేశానని, కానీ తన ఓటుకు విలువ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, భట్టి విక్రమార్క మోసం చేశారని వేణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు." --- ఇంటి స్థలం కూడా లేని నిరుపేద కుటుంబం "వేణు కుటుంబానికి ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉంటున్నారు. ఈ జిల్లాకు చెందిన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రశ్నిస్తున్నాను. మీ ప్రభుత్వంలో పేదవారికి ఇల్లు ఇచ్చే క్రైటీరియా ఏమిటి? ఒక బీసీ కుటుంబంలో తల్లి మానసిక వికలాంగురాలై, ఇల్లు లేక అవస్థలు పడుతుంటే మీకు కనిపించడం లేదా?" --- నిరుద్యోగులు అధైర్యపడొద్దు "రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం—మీరు ఎవరూ అధైర్య పడొద్దు, తొందరపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదనేది వాస్తవం. ఒక రెండేళ్లు ఓపిక పట్టండి, మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. నిరుద్యోగ యువత అందరినీ 100 శాతం ఆదుకుంటాం." --- పోలీసుల నిర్బంధంపై మండిపాటు "హాస్పిటల్ వద్ద రాత్రి నుంచి రాక్షస పాలన సాగుతోంది. పోలీసులు పెట్టి కుటుంబ సభ్యులను కూడా వేణు దగ్గర ఉండనివ్వడం లేదు. పరామర్శించడానికి వచ్చిన మాజీ మంత్రి, మాజీ లోక్‌సభ పక్ష నేత, మాజీ జెడ్పీ చైర్మన్ మరియు నన్ను డోర్లు పెట్టి ఆపే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులను, పికెట్లను పెట్టి ఆపినా ప్రజల్లో వచ్చే ఆగ్రహాన్ని ఈ ప్రభుత్వం చవిచూడక తప్పదు."చివరగా, ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సోదరుడు వేణుకు తక్షణమే ప్రభుత్వం స్పందించి, మెరుగైన ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించి ప్రాణాలను కాపాడాలి, వేణు నిరుపేద కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేయాలి అని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తూ, సోదరుడు వేణు కుటుంబానికి మరియు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తాతా మధుసూదన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల (ఆర్ జేసి) కృష్ణ, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకట రమణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నగర, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, వాచేపల్లి లక్ష్మా రెడ్డి, అజ్మీరా వీరు నాయక్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్, అయ్యప్పరెడ్డి జ్యోతి రెడ్డి, నాయకులు సామినేని హరిప్రసాద్, బిరెడ్డి నాగచంద్రారెడ్డి, బంక మల్లయ్య, మహమ్మద్ రఫీ, మోరంపూడి ప్రసాద్, గొద్దేటి మాధవ రావు, గడ్డం వెంకట్, పగడాల రవికుమార్, ఆరెంపుల వీరభద్రం, యడవల్లి బిక్షం, మాటేటి కిరణ్ కుమార్, నాగార్జున, శంకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గుండె నొప్పితో రైల్వే విశ్రాంత ఉద్యోగి ప్రేమ్ మృతి

- మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు
- ప్రేమ్ ఆకస్మిక మృతితో కన్నీటి పర్యాంతమైన బలగం



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** రైల్వే శాఖలో ఏ -1 ఎక్స్ ప్రెస్ గార్డు గా కొలువు చేసి, విశ్రాంతి పొందిన పెనుమల ప్రేమానందం అలియాస్ ప్రేమ్ గుండె నొప్పితో హఠన్మరణం చెందారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గార్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ బజారు-గాంధీ పార్కు బజారుకు చెందిన కీ.శే పెనుమల పుల్లయ్య అలియాస్ పోలీస్ పుల్లయ్య రెండో కుమారుడు ప్రేమ్. పట్టుదలతో చదివి, రైల్వే శాఖలో ఉద్యోగం సాధించుకున్నారు. ఉద్యోగ రంగంలో అంచలంచలుగా ఎదిగి, ఏ-1 గార్డు గా పదోన్నతి పొంది, గత 2020లో పదవి విరమణ పొందారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని జయ నగర్ లో కుటుంబ సామెతంగా నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఒక్క సారిగా గుండె నొప్పి రావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు-అక్కడి నుంచి ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించి, చికిత్స చేస్తుండగా ప్రేమ్ మృతి చెందారు. మృతునికి భార్య సుశీల రాణి, కొడుకు అశ్విని కుమార్, ఇద్దరు కూతుర్లు ప్రియాంక, పావని ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కుని కోల్పోయమని భార్య, కొడుకు, బిడ్డల, బంధువుల రోధనలు మిన్నటాయి.-ప్రముఖ పాత్రికేయులు, గార్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ బుడన్, జరనరల్ సెక్రటరీ సిరిపంగి నాగేశ్వరరావు, కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయులు పంజాల ఐలయ్య, వజ్రం నాగేశ్వరరావు లు ప్రేమ్ భౌతిక కాయాన్ని ఆదివారం సందర్శించి, పూల మాలలు వేసి, ఘనంగా నివాళులార్పించారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మతల్లి బోనాల మహోత్సవం





**సంగారెడ్డి, ఆగస్టు 2, నేటి శుభోదయ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ శివారులో వెలసిన రేణుక ఎల్లమ్మతల్లికిఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజాకార్యక్రమాలు గావించి,ఘటంను సమర్పించారు,అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీరేణుక ఎల్లమ్మతల్లికి ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డోలు వాయిద్యాలు డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు.

## కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరం : మాజీ మంత్రి పువ్వాడ





**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ బీఆర్టీయు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికీ రూ.12,000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినా, అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు.ఆటో డ్రైవర్లు నిత్యం పెరుగుతున్న డీజిల్, పెట్రోల్, సీఎన్జీ ధరలు, విడిభాగాల ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, ఫైనాన్స్ ఈఎంఐలు, కుటుంబ పోషణ భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వారికి భరోసా కల్పించాల్సిన సమయంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అనేక మందికి ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, ఆటో డ్రైవర్ల కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు శాశ్వత సంక్షేమ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రమాద బీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందించి ఆర్థిక భరోసా కల్పించిందని తెలిపారు. కార్మిక వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పనిచేసిందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆటో డ్రైవర్లు కీలక పాత్ర పోషించారని, ఉద్యమంలో ముందుండి పోరాడిన వారిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అధికారంలోకి రావడానికి ఆటో డ్రైవర్లను ఓట్ల కోసం ఉపయోగించుకుని ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

## వనమా విశ్వేశ్వరరావుకు మాజీ ఎంపీ నామ పరామర్శ

- వైరాలోని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ ఎంపి





**వైరా, ఆగస్టు 2, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందిన అనంతరం స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు ఆదివారం వైరాలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా వనమా విశ్వేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నామ నాగేశ్వరరావు, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు.కొణతాలపల్లి సుబ్బారావు ని పరామర్శఅనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఉన్న కొణతాలపల్లి సుబ్బారావు నివాసానికి వెళ్లి సుబ్బారావుని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిష త్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా మాజీ ఎంపీపకట్టాకృష్ణార్జునరావు, మండలఅధ్యక్షుడుబాణాలవెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి వైరా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టిలో తీయనిది స్నేహమే

**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఈ ప్రపంచంలో ఎన్నో బంధాలు ఉన్నప్పటికి అన్నింట్లో మెరుగైనది 'స్నేహం' అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక విజ్ఞాన్ విద్యాలయంలో ఆదివారం 'స్నేహితుల దినోత్సవం' సందర్భంగా జరిగిన మిత్రుల గెట్ టుగెదర్ లో ఆయన మాట్లాడుతూ కుల, మత, ప్రాంతాలకతీతంగా మనసులను కలిపే ఈ మధురమైన బంధానికి ప్రతీకగా ప్రతిఏటా ఆగస్టు నెల మొదటి ఆదివారం 'స్నేహితుల దినోత్సవం' జరుపుకుంటామని, కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, ఎలాంటి ఆపదలోనైనా వెన్నంటి నడిచే నిజమైన స్నేహితుడు దొరకడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. రక్త సంబంధం కన్నా మిన్నగా భావించే ఈ స్నేహబంధం జీవితానికి ఒక సార్థకతను తెస్తుందని, ఒంటరితనంలో ఓదార్పుగా, విజయాలలో హితుడిగా నిలిచే స్నేహితులు మన జీవితంలో ఉండటం అవసరమని పేర్కొంటూ ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.

# వైరా లో ఘనంగా బోనాల జాతర



**వైరా, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
వైరా ద్వారకా నగర్ లో శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి దేవాలయంలో భక్తులు బోణాల జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు బోనాల వేడుక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ అమ్మవారికి బోనమెత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వైరా పట్టణం లో మహిళలు బోనాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ అషాడ మాసంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం శుభప్రధమని అన్నారు వైరా నియోజక వర్గ ప్రజలకు అమ్మవారి అశీసులు అందాలని కోరారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావుకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ , ఏఎంసీ చైర్మన్ బోళ్ల గంగారావు, పీసీసీ ,పమ్మి అశోక్, మోర్ శ్రీకాంత్, దొడ్డ పుల్లయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు,ఉంద్రు శ్యాంబాబు, కర్నాటి హనుమంతరావు వీరయ్య, కంభంపాటిసత్యనారాయణ, తోటకూర వీరబాబు, ద్వారకా నగర్ యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణ పోల పోచమ్మ తల్లి బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు





**వైరా, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
వైరా పట్టణంలోని ద్వారక నగర్‌లో ద్వారక నగర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల పండుగ భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది.వైరా శాసనసభ్యులు శ మాలోత్ రాందాస్ నాయక్ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ద్వారక నగర్ యూత్ సభ్యులు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బోనాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఖమ్మం జిల్లా డాక్టర్ సెల్స్ అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ, 18 వ వార్డు కౌన్సిలర్ గోరింట్ల సులోచన, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ విగ్నేష్ నాయక్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్,సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీలం చంద్రశేఖర్ రెడ్డి, వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు, వైరా మండల కాంగ్రెస్పార్టీనాయకులు దొడ్డ పుల్లయ్య, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, 14 వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు,ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు,గోరంట్లపిచ్చారావు ,కర్నాటిహనుమంతరావు,తెల్లూరివీరయ్య ,కంభంపాటిసత్యనారాయణ, బొడ్డు కృష్ణయ్య, దేవరకొండ శీను, , ఒకటో వార్డు అధ్యక్షుడు బుడిగి వెంకన్న, తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరు నాగేశ్వరావు, నిర్వహణ కమిటీ సభ్యులు తోటకూర గోపి ,తోటకూర వీరబాబు ,ఏదునూరు శీను, వాడపల్లి రామారావు, చీమల రాకేష్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్నేహాని కన్న మిన్న...లోకాన లేదురా...

- ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి, కొట్టం ఆంజనేయులు
- 27 ఏళ్ల స్నేహబంధం-ఈ బంధం విడదీయరానిది
- స్నేహితులందరికీ స్నేహితుల రోజు శుభాకాంక్షలు





**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 2 , నేటి శుభోదయ :**
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి అతని మిత్రుడు కొట్టం ఆంజనేయులు గత 27 ఏళ్లుగా ఫ్రెండ్షిప్ కొనసాగుతుంది. కష్టసుఖాల్లో స్నేహాన్ని వదిలేయకుండా 27 ఏళ్లుగా కలిసి ఉంటూ ఒకరికొకరు అండగా ఉ ంటూ, స్నేహ మేరా జీవితానికి వెలుగు నిచ్చే వెన్నెల అనేలా స్నేహం ఏర్పడింది బిక్షపతి ఆర్టీసీ కండక్టర్ గా–ఆంజనేయులు ఇబ్రహీంపట్నం వసుంధర బాలికల జూనియర్ కళాశాలలో క్లర్కుగా పనులు చేస్తున్నాడు. వీరిద్దరూ స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారు.విహారయాత్రకు ఫంక్షన్స్ కి ఎక్కడ వెళ్లిన కలిసే వెళ్తారు,అన్ని బంధాలలో స్నేహబంధం గొప్పదని చాటుతున్నారు.

# అంబరాన్నంటిన ఆషాడం బోనాలు, పూజల్లో పాల్గొన్న దీపక్ చౌదరి



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరం త్రీ టౌన్ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆషాఢం బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నందు దాదాపు త్రీ టౌన్ ప్రాంత ప్రజలంతా అక్కడకు చేరుకుని, శివ సత్తుల కోలాటం, డప్పుల చప్పుళ్లు, డిజే సౌండ్ లతో ఉర్రూతలూగించారు. హైదరాబాద్ కి ధీటుగా ఖమ్మం లో ఉత్సవాలు జరుగుచున్నాయి. మహిళలు నెత్తిన బోనాలు, కోళ్లు మేకల మొక్కలతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. అర్చకులు దీపక్ చౌదరి కి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ ఇక్కడకు రావడం పెద్దమ్మ తల్లి దీవెనలు అందుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన నిర్వాహకులకు అభినందనలు అని, తమ కుటుంబాలు చల్లగా ఉండాలని బోనాలతో అమ్మవారి నీ మొక్కలు తీర్చుకుంటున్న ఆడబిడ్డలంఘరికీ మంచి జరగాలని ఆ అమ్మ వారిని వేడుకున్నారు. వేలాదిగా పిల్లా పాపలతో వచ్చిన భక్తులను చూస్తుంటే మనం ఖమ్మం లో ఉన్నామా, హైదరాబాద్ లో ఉన్నామా అని అనిపిస్తుందని అక్కడకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, డిసిసి అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్ రావు, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, మాజీ కార్పొరేటర్ లు రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, డోన్ వాన్ రవి, డివిజన్ కాంగ్రెస్ నాయకులు అర్వపల్లి శివ, నల్లపు శ్రీనివాస్ రావు, సాదే శంకర్, దేవత్ శంకర్ నాయక్, ధనాల రమణ, పత్తికొండ శ్రీనివాసరావు, సాదే చరణ్,వాదంశెట్టి భరత్ , తుపాకుల మధు, పిడుగు మల్లికార్జున్,అరుణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో ఘనంగా శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాలు





**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, చింతకాని మండలం నేరడ గ్రామంలో శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.బోనాల కార్యక్రమంతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, షేక్ దస్తగిరి, మట్టా రవి, కాటిరాల మహేష్, కేతిబోయిన పుల్లయ్య, మట్టా నరేష్, బండి నాగేష్, గన్నారపు అప్పారావు, పులిపాటి వెంకన్న, పగిళ్లపల్లి శంకర్, పగిళ్లపల్లి ఉప్పలయ్య, తాటికొండ పుల్లాచారి, పులిపాటి ఉపేంద్ర, అన్నపురెడ్డి పుల్లయ్య, దెయ్యాల సాయి, పులిపాటి భద్రయ్య,పగిళ్లపల్లి రాములు,మట్టా విధిబాబు,కోట చిన్నబచ్చులు, కోట వీరయ్య షేక్ పఠాన్ సొందు షేక్ చిమ్మపూడి సొందు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, ఆగస్టు 2, నేటి శుభోదయ :** సదాశివపేట పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలు, ఊరేగింపు కార్యక్రమాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశాలి పతకేరి, గొల్లకేరి పద్మశాలి సంఘం, కురుమ సంఘం,కౌన్సిలర్ గౌరీదేవి తుల్జారం రాఘవేంద్ర నగర్ బోనాలు, మహంకాళి ఆలయం, చాపలకేరి మహంకాళి బోనాలు , బంగారు మైసమ్మ బోనాలు , గొల్ల యాదవ సంఘం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రజలతో మమేకమై ప్రజలతో ముచ్చటిస్తూ బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, పట్టణ అధ్యక్షుడు వీరేశం, చింత సాయినాథ్, చెన్నకర్ , కౌన్సిలర్ సోమశేఖర్, శ్రీధర్ రెడ్డి, డాకూర్ అశోక్ గౌడ్, చిక్కుల మల్లేశం, నగేష్, సంక్షయ్ గౌడ్, నక్క పప్పి నాని శ్రీకాంత్, నల్ల సుధాకర్, మెరుగు శంకర్, మాజీ సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి మందిరం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సామూహిక బోనాల ఉత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజు



**సంగారెడ్డి, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
సదాశివపేట, ఆగస్టు 2: సదాశివపేట పట్టణంలోని చాపలకేరిలో శ్రీ మహంకాళి మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక బోనాల ఊరేగింపు ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య పోతురాజుల విన్యాసాలతో, జోగిని బోనంతో యువకుల డాన్సులతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జోగిని బోనం అందరిని అలరించింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి–ప్రియాంక పవన్, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమతతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.ప్రతి సంవత్సరం ఆనవాయితీగా పులిమామిడి రాజు దంపతులు అమ్మవారికి బంగారు కళ్లతో పాటు బంగారు నుదుటి తిలకాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి సమర్పించడం విశేషంగా నిలిచింది. భక్తి పారవశ్యంతో సమర్పించిన ఈ కానుకలు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, చాపలకేరిలో వెలసిన శ్రీ మహంకాళి అమ్మవారు మహిమగల దేవతగా భక్తుల విశ్వాసాన్ని చూరగొన్నారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారని, భక్తితో కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఆదివారం నిర్వహించే బోనాల ఊరేగింపు చాపలకేరి నుండి దుర్గాభవాని ఆలయం వరకు అత్యంత వైభవంగా సాగి, అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, కౌన్సిలర్లు పులిమామిడి మమత, వైద్యం గోపి ప్రియాంక పవన్ , శంకర్ గౌడ్, నర్సింలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, కోవూరి విజయ్, షాజ్జి భాయ్, బిట్ల ప్రేమ్, లడ్డు వెంకన్నబాబు, శ్రీ మహంకాళి మందిరం అధ్యక్షుడు నల్ల సుధాకర్ , కార్యదర్శి శంకర్, కమిటీ సభ్యులు చాపల హన్మంతు, బంటు రవి, అఖిల్, క్రిష్ణ, ప్రవీణ్, నరేందర్, మనోహర్, ఆనంద్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.

# రూ.52 కోట్ల పెట్టుబడి మోసం ఛేదించిన పోలీసులు

- ప్రధాన నిందితుడు అరెస్ట్.. 35 వాహనాలు, స్థిరాస్తులు గుర్తింపు.



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.52 కోట్ల పెట్టుబడి మోసం కేసును జిల్లా పోలీసులు ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్‌ను అరెస్టు చేసి, నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆదివారం ఈ వివరాలను వెల్లడించారు.లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం.134/2026 కేసులో భార్పాటి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు భద్రాచలం ఐటీసీ పేపర్‌బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పి, భాగస్వామ్యం కల్పిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి సుమారు రూ.52 కోట్ల పెట్టుబడులు సేకరించినట్లు గుర్తించారు.దర్యాప్తులో బాధితుల విశ్వాసాన్ని పొందేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి, లాభాల్లో 4 శాతం వాటా ఇస్తామని హామీ ఇచ్చి మోసానికి పాల్పడినట్లు తేలిందని తెలిపారు. బీకే నాయుడు అండ్ కో., రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ ఈ మోసానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు.సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడిని కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకొచ్చి విచారించినట్లు తెలిపారు.విచారణలో భాగంగా నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 06 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 03 ట్రాక్టర్లు, 02 వ్యవసాయ పరికరాలు, 07 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 02 ట్రైలర్లతో కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్‌ను గుర్తించినట్లు తెలిపారు.ఈ కేసులో బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, సంబంధిత పత్రాల పరిశీలన కొనసాగుతోందని, మరిన్ని బాధితులను గుర్తించి నేరార్జిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు.అధిక లాభాలు, తక్కువ సమయంలో రెట్టింపు రాబడుల పేరుతో పెట్టుబడులు కోరే వ్యక్తులు, సంస్థలను గుడ్డిగా నమ్మవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా లేదా మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

# విజయదీపం వెలిగిస్తున్న 'ఉద్దీపకం–3'

- గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షల దిశగా మరో ముందడుగు
- ఇంగ్లీష్, గణిత నైపుణ్యాల పెంపే లక్ష్యం
- ఓఎంఆర్ విధానంలో సాధన పుస్తకాలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 02, నేటి శుభోదయ :** గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో భద్రాచలం ఐటిడిఏ 'ఉద్దీపకం–3' వర్క్‌బుక్‌ను సిద్ధం చేసింది. ఇప్పటికే విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించిన 'ఉద్దీపకం–1', 'ఉద్దీపకం–2' విజయాన్ని కొనసాగిస్తూ, తాజాగా 'ఉద్దీపకం–3'ను రూపొందించినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.గిరిజన విద్యార్థులు నవోదయ, గురుకులాలు, సైనిక్ స్కూల్స్, కేంద్రీయ విద్యాలయాలు వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించేలా ఈ వర్క్‌బుక్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యం, తార్కిక ఆలోచన, ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌తో పాటు ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించేలా ఇందులో ప్రత్యేక అంశాలను చేర్చినట్లు వివరించారు.ఉద్దీపకం–3 ప్రత్యేకతలు1, 2 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ప్రాథమిక అభ్యాస నైపుణ్యాల అభివృద్ధి.3వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, గణిత సాధన పుస్తకాలు.4, 5 తరగతుల విద్యార్థులకు చదవడం, అర్థం చేసుకోవడం, రాయడం, మాట్లాడే నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక ఆంగ్ల సాధన పుస్తకాలు.ఇంగ్లీష్ వ్యాకరణంపై ప్రత్యేక శిక్షణ.సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలు, ఐటీ, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి అంశాల పరిచయం.గణితంలో తార్కిక ఆలోచన పెంపొందించే ప్రశ్నావళి.నవోదయ, గురుకులాలు, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడే నమూనా ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లు.మెరుగైన అభ్యాస ఫలితాలుఉద్దీపకం–1, 2 అమలుతో గిరిజన విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత సమస్యల పరిష్కార సామర్థ్యం గణనీయంగా మెరుగుపడినట్లు అధికారులు తెలిపారు. వర్క్‌బుక్ నిర్వహణలో సుమారు 95 శాతం మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు వెల్లడించారు.పాఠశాలల్లో చేరికలు పెరుగుదలఉద్దీపకం కార్యక్రమం అమలుతో గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. గత విద్యాసంవత్సరంలో సుమారు 1,100 మంది విద్యార్థులు చేరగా, ఈ విద్యాసంవత్సరంలో అదనంగా 600 మంది చేరడం కార్యక్రమం విజయానికి నిదర్శనమన్నారు.మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణగత నెల 29న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా 'ఉద్దీపకం–3' వర్క్‌బుక్‌ను ఆవిష్కరించినట్లు ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. త్వరలోనే అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలకు ఈ వర్క్‌బుక్‌లను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.విద్యను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా పోటీ ప్రపంచానికి అనుగుణంగా గిరిజన విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా 'ఉద్దీపకం' కార్యక్రమం ఒక కీలక మైలురాయిగా నిలుస్తోందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# వైభవలక్ష్మి ఆలయంలో భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణ మహోత్సవం ముగింపు



**వికారాబాద్, ఆగస్టు 02, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వైభవలక్ష్మి ఆలయంలో గీతా వాహిని ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన భగవద్గీత పారాయణ మహోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని పలు దేవాలయాల్లో నిర్వహించిన పారాయణ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాయి.గీతా వాహిని సంస్థ గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరంగా భగవద్గీత ప్రచారాన్ని నిర్వహిస్తూ, గీతలోని జీవన విలువలు, ధర్మబోధనలు, ఆధ్యాత్మిక సందేశాలను సమాజానికి చేరవేస్తూ విశేష సేవలు అందిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా యువతతో పాటు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగేందుకు ప్రేరణ పొందుతున్నారు. ముగింపు కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఫసల్వాడి జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత మానవ జీవితానికి మార్గదర్శిని అని, శ్రీకృష్ణుడు అర్జునుడికి అందించిన గీతా బోధనలు నేటి సమాజానికీ అత్యంత అవసరమని అన్నారు. మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని, కుటుంబంలో ఆధ్యాత్మిక విలువలు, సంస్కారాలను పెంపొందించడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవద్గీత పారాయణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు పాల్గొన్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు..

# స్నేహమేరా జీవితానికి-వెలుగునిచ్చే వెన్నెల

- రక్తం పంచుకున్న తోబుట్టువులు.. జీవితాంతం తోడు ఉంటారో లేదోగానీ
- స్నేహితులు మాత్రం మన నీడలా మనవెంటే ఉంటారు
- బిజెపి సీనియర్ నాయకులు నీట్టు శ్రీశైలం




**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం స్నేహితులందరికీ స్నేహితుల రోజు శుభాకాంక్షలు తెలుపుతూ,1935 సంవత్సరంలో అమెరికాకు చెందిన ఓ వ్యక్తి పోలీసుల కాల్పుల్లో చనిపోయాడు. తన స్నేహితుడి మరణాన్ని తట్టుకోలేని అతడి స్నేహితుడు.ఆగస్టు మొదటి ఆదివారం రోజున ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. వారి స్నేహానికి గుర్తుగా అమెరికన్ కాంగ్రెస్ ఆగస్టు తొలి ఆదివారాన్ని 'ఫ్రెండ్ షిప్ డే'గా ప్రకటించిందని చెబుతారు.ఒక్కోసారి ఓటమి కూడా మేలే చేస్తుంది. నిజమైన మిత్రులెవరో నీకు తెలిసేలా చేస్తుంది.ఆపదలో అవసరాన్ని, బాధల్లో మనసుని తెలుసుకుని సహాయపడేవాడే నిజమైన స్నేహితులకు.హృదయ పూర్వక స్నేహితుల రోజు శుభాకాంక్షలు.

# యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, ఎడ్యుకేషన్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** నగరంలోనీ కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ 2026 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆగష్టు 3 నుంచి ప్రారంభం కానున్న వెబ్ ఆప్షన్స్ లో తమ కళాశాల కోడ్ 'కేయూ కేహెచ్ ఎస్ఎఫ్' ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని సీటు పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94406 52571, 99122 63863 నంబర్లను సంప్రదించాలాన్నారు.

# ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి - జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 2 , నేటి శుభోదయ :** సోమవారం (ఆగస్టు 3) కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన లిఖితపూర్వక వినతిపత్రాలను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజల నుంచి అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్వీకరించి, వాటిపై సత్వర చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్‌కు షాక్

## - కవిత సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరిన యువ నాయకుడు సుల్తాన్ (రామ్)



**తలకొండపల్లి, ఆగస్టు 2, నేటి శుభోదయ** తెలంగాణ రాజకీయాల్లో మార్పుల పర్వం కొనసాగుతోంది. ర ంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.మ ండలానికి చెందిన ప్రముఖ యువ నాయకుడు, వెల్జాల్ గ్రామ నివాసి సుల్తాన్ (రామ్) బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.తలకొండపల్లి మండల టిఆర్ఎస్ (తెరాస) సీనియర్ నాయకుడు వద్దే సాయి ఆధ్వర్యంలో సుల్తాన్, పార్టీ ముఖ్య నాయకురాలు కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.వద్దే సాయి ఆధ్వర్యంలో కవిత సమక్షంలో ఆయన అధికారికంగా తెరాసలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన అనంతరం యువ నాయకుడు సుల్తాన్ మాట్లాడుతూ,నియోజకవర్గ మరియు మండల అభివృద్ధి కోసం,యువత సంక్షేమం కోసమే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు 3 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- స్థానిక ఎంపీడీవో గారికి వినతిపత్రం



**సంగారెడ్డి, ఆగస్టు 02, నేటి శుభోదయ :** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలల నుంచి బకాయి ఉన్న వేతనాలు ప్రభుత్వాలు తక్షణమే చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో గారికి వినతిపత్రం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు కే రాజేందర్ లు మాట్లాడుతూ గ్రామీణ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు, పిల్లల యొక్క ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న చాలీచాలని జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్నాము అని అన్నారు వచ్చే జీతం కూడా సకాలంలో రావడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలల బకాయి జీతాలను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళనg చేస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు వరలక్ష్మి శ్రీనివాస్ ఈశ్వర్ రాజు నగేష్ సిద్దన్న ప్రభాకర్ చంద్రన్న కవిత మల్లేశం అనిల్ నరేష్ మోహన్ హరికృష్ణ శ్రీనివాస్ శంకర్ రమేష్ రవి సూర్య ప్రభ సూర్య కళ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పది లక్షల రూపాయలతో కంబాలపల్లి లో అభివృద్ధి కార్యక్రమాలు



**సంగారెడ్డి,0 ఆగస్టు 02, నేటి శుభోదయ :** సదాశివపేట మండలంలోనీ కంబాల పల్లి గ్రామంలో N R E G S కింద గ్రామ అభివృద్ధి కోసం10 లక్షల సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగింది సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి గారి మరియు గ్రామ సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు గారి ఆధ్వర్యంలో మరియు ఉప సర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ ఆంజనేయులు గారి మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది వార్డ్ మెంబర్స్ పసుల ప్రభు బేలూరి ప్రభాకర్ రెడ్డి సయ్యద్ ఆఫ్రిన్ బేగం మునీర్ మరియు గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి సుజాత మాజీ వార్డ్ మెంబర్ ఇందూరి కృష్ణ మాజీ వార్డ్ నెంబర్ కుమ్మరి చంద్రయ్య మాజీ వార్డ్ మెంబర్ తలారి దేవయ్య ఇందూరి ఫీల్డ్ అసిస్టెంట్ ఇందూరి నరేందర్ సయ్యద్ రసూల్ పసుల సురేష్ బాబు గౌండ్ల ప్రభు కుమ్మరి సుధాకర్ షేక్ బాబర్ మియా సయ్యద్ ఇంతాజ్ ఎండి నవాబ్ తలారి ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# భర్తతో మనస్పర్థలు.. ఇంటి నుంచి వెళ్లిపోయిన వివాహిత



**నేరేడ్మెట్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** భర్తతో డబ్బుల విషయమై జరిగిన మనస్పర్థల అనంతరం ఓ వివాహిత ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ద్వారకామాయి కాలనీకి చెందిన గణపురం సునీల్ తన భార్య సరస్వతి (25), పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. శనివారం డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం సునీల్ పని నిమిత్తం బయటకు వెళ్లగా, సరస్వతి ఇంటి నుంచి వెళ్లిపోయింది.కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం సునీల్ నేరేడ్మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సమస్యలకు నిలయాలుగా సంక్షేమ హాస్టళ్లు

- అమ్మాయిల హాస్టల్ లో అనేక సమస్యలు
- సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించాలి
- విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల వినతి



**వికారాబాద్, ఆగస్టు 02, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల::సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువు కంటే కూడా సమస్యలు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుల్కచర్ల మండలంలోని సంక్షేమ హాస్టళ్లు సమస్యలతో సతమతమవుతున్నాయి. విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉమ్మడి కుల్కచర్ల మండలంలోని ముజాహిద్ పూర్ గ్రామంలో రెండు హాస్టల్లో ఉన్నాయి బండావెల్కిచర్ల గ్రామంలో రెండు హాస్టల్లో ఉన్నాయి అంతారంలో ఒక హాస్టల్ కొత్తపల్లి గ్రామంలో ఒక హాస్టల్ మరికల్ గ్రామంలో ఒక హాస్టల్ రాంపూర్ గ్రామంలో హాస్టల్, కుల్కచర్ల మండల కేంద్రంలో నాలుగు హాస్టల్ లు అందులో రెండు (కేజీవీబీ) ఒకటి చౌడాపూర్ కస్తూరిబా గాంధీ ఒకటి కుల్కచర్ల ★కస్తూరిబా గాంధీ అమ్మాయిల హాస్టల్ లో అనేక సమస్యలు నెలకోనయనివి ద్యార్థినిల తల్లిదండ్రుల తెలిపారు.కుల్కచర్ల రెండు బాలుర హాస్టల్లో ఉన్నాయి అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని ఉందన్నట్లు హాస్టలను ఏర్పాటు చేశారు.కానీ వసతుల కల్పన మర్చిపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టళ్లలో శుభ్రత లేకపోవడం,తాగునీటి సమస్యలు,నాణ్యమైన భోజనం అందకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.విద్యార్థులకు సరిపడా పడకలు లేకపోవడంతో గదులు కిక్కిరిసిపోతున్నాయి.భవనాలకు మరమ్మతులు లేక ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతోందని ముఖ్యంగా అమ్మాయిల హాస్టల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులతో రోధిస్తూ పేర్కొంటున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించి హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# దారుణం..భార్య కాళ్లు, చేతులు కట్టేసి మెడ కోసి హతమార్చిన భర్త




**వరంగల్, ఆగస్టు 02, నేటి శుభోదయ :** హనుమకొండ జిల్లాలో శనివారం రాత్రి అత్యంత క్రూరమైన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన భార్యను కిరాతకంగా హత్య చేశాడు. కాకతీయ యూనివర్సిటీ (కేయు) పోలీస్ స్టేషన్ పరిధిలోని యాదవనగర్ (కృష్ణకాలనీ)లో శనివారం రాత్రి కుటుంబ కలహాల నేపథ్యంలో అనిల్ అనే వ్యక్తి తన భార్య రజిత (31) కాళ్లు, చేతులు కట్టేసి గొంతు కోసి దారుణంగా హత్య చేసిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సంఘటన వివరాలునిందితుడు వృత్తిరీత్యా మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న ఈ దంపతులకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. గత కొంత కాలంగా వీరి మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు.శనివారం రాత్రి దంపతుల మధ్య గొడవ తీవ్రమవడంతో, భర్త భార్య కాళ్లు, చేతులు కట్టేసి మెడ కోసి అత్యంత దారుణంగా హత్య చేశాడు. రక్తం మడుగులో పడివున్న ఆమె స్థలంలోనే ప్రాణాలు విడిచింది."పోలీసుల రంగ ప్రవేశం – విచారణ ప్రారంభం"సమాచారం అందుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (ఎంజీఎం)కి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు.అనాథలుగా మారిన చిన్నారులుభర్త చేసిన ఈ ఘాతుకానికి ఒకవైపు తల్లి ప్రాణాలు కోల్పోగా, మరోవైపు తండ్రి జైలుపాలయ్యే పరిస్థితి నెలకొంది. దీంతో వారిద్దరి ఇద్దరు చిన్న పిల్లలు ఒక్కసారిగా అనాథలుగా మారారు. తల్లి ఇక లేదనే నిజం తెలియక, తండ్రి ఎక్కడ ఉన్నాడో అర్థం కాక ఆ చిన్నారులు ఏడుస్తున్న తీరు స్థానికులను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి."

# గణపతికి ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు

- సంకటాలు తొలిగించే సంకష్టహర చతుర్థి
- ఆషాడ మాసం అత్యంత పవిత్రమైనది

**మంథని, ఆగష్టు-02, నేటి శుభోదయ :** ఆషాడ మాసంలో వచ్చిన సంకష్టహర చతుర్థి ఎంతో పవిత్రమైనది. శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆదివారం గణనాథుని ఆలయములో భక్తులు విఘ్నేశ్వరుని దర్శించుకుని పునీతులయ్యారు. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయి. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలు తీరడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆషాడ మాసంలో వచ్చిన చతుర్థి ఎంతో విశిష్టమైనది. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని ఆదివారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గణపతికి ఇష్టమైన చవితి తిథి రోజున నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలంటే "ఓం గం గణపతియై నమః " అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 9. 55 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయష్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) 121 సమర్పించడం అలాగే 121



ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయములో భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# సర్టిఫికెట్ పోగొట్టుకున్నట్లు ప్రకటన

**బోనకల్, ఆగష్టు-02, నేటి శుభోదయ :** నేను భూక్య జాను, తండ్రి పేరు భూక్య శంకర్ సింగ్, నివాసం బోనకల్, ఖమ్మం జిల్లా.నాకు చెందిన ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (SSC) ఒరిజినల్ సెకండరీ స్కూల్ సర్టిఫికెట్, హాల్ టికెట్ నెం: 1330202700, మార్చి–2013 బ్యాచ్, ఇటీవల పోగొట్టుకున్నాను.ఈ విషయమై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయడం జరిగింది. పై సర్టిఫికెట్ ఎవరికైనా లభించినట్లయితే దయచేసి సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా క్రింది చిరునామాకు అప్పగించగలరు.ఎవరైనా ఈ సర్టిఫికెట్‌ను దుర్వినియోగం చేసినట్లయితే, దానికి నేను ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యుడిని కాను అని జాను అన్నారు.





# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**ఖమ్మం, ఆగస్టు-02, నేటి శుభోదయ :** విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు కోరారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవన్ నందు షేక్ రంజాన్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంకా 20% శాతం మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, నోటు పుస్తకాలు అందలేదని వెంటనే అందించాలని కోరారు. విద్యార్థులకు ఇస్తామన్న కిట్ , రెండు జతల ఏకరూప దుస్తులు కనీసం ఆగస్టు -15 నాటికైనా అందించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పిల్లలకు పౌష్టికాహారమైన కోడిగుడ్ల ధర రేటు పెరిగినందున వంట ఏజెన్సీలు రెండు గుడ్లు మాత్రమే ఇస్తున్నారని, గిట్టుబాటు కానందున మూడవ గుడ్డు ఇవ్వలేమని తెలియజేస్తున్నారని, కావున ప్రభుత్వమే కోడిగుడ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లాగా సరఫరా చేయాలని లేదా గుడ్ల ధరను మార్కెట్ రేట్ల కనుగొనంగా వంట ఏజెన్సీలకు చెల్లించాలని, ఏజెన్సీల వేతనాలు పెంచాలని కోరారు. బియ్యం 50 కేజీల బస్తాలో మూడు నుండి ఐదు కేజీలు తరుగు వస్తున్నందున నికరంగా తూకం వేసి పాఠశాలలకు సరఫరా చేయాలని కోరారు. సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ అందించాలని, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, సర్దుబాట్లు ఉపాధ్యాయుల సౌలభ్యానికి కాకుండా విద్యార్థుల విద్యాభ్యాసాన్ని, నమోదును దృష్టిలో పెట్టుకొని, విద్యార్థుల కోణంలో సర్దుబాట్లు ఉండాలని, రాజకీయ పలుకుబడి, పైరవీలకు అతీతంగా నిబంధనల ప్రకారం సర్దుబాట్లు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు అధికారులు కృషి చేయాలని కోరారు. కొన్ని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరతతో విద్యార్థులకు బోధన జరగడంలేదని , ఎఫ్ఏ-1 పరీక్షలు ఎలా రాస్తారని అధికారులను ప్రశ్నించారు. వెంటనే సర్దుబాట్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున చుట్టుపక్కల మండలాల్లో మిగులు ఉన్న ఉపాధ్యాయులను నిబంధనల మేరకు ఖమ్మం నగర పాఠశాలలకు సర్దుబాటు చేయాలి కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన సర్దుబాటులను రద్దు




చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల అవసరాలకు ఇచ్చే గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో, మన ఊరు మనబడి ,మన బస్తీ మనబడి పేరుతో నిర్వహించిన పనులకు బిల్లులను చెల్లించాలని కోరారు. పాఠశాలలను, ఉపాధ్యాయులను పర్యవేక్షించే పర్యవేక్షణాధికారుల పోస్టులు గత 20 సంవత్సరాల నుండి భర్తీ చేయకపోవడం వల్ల విద్యారంగంలో సంక్షోభం ఏర్పడిందని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేసి పర్యవేక్షణను పటిష్టం చేయాలని కోరారు. పంచాయితీకి ఒక ప్రాథమిక పాఠశాలను మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేయాలని, నర్సరీ ,కేజీ తరగతులు, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా తగు చర్యలు తీసుకొని పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఉన్న బడులను బాగు చేయాలని ,నూతన బడులు అవసరంలేదని, ఖమ్మం నగరంలోని నూతన కాలనీల్లో ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బుర్రి.వెంకన్న,వల్లంకొండ రాంబాబు, బానోతు రాందాస్, పినపాక సురేష్, షేక్ ఉద్దండ్ షరీఫ్, సద్దా బాబు, మంగీలాల్ ,కిషోర్ శ్రీనివాస రావు, రంగారావు, సుధాకర్, నాగేశ్వరరావు ,కోటయ్య, నరేంద్ర ,పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరిగూడలో వైభవంగా మహంకాళి బోనాలు



**షాబాద్, ఆగస్టు 2 , నేటి శుభోదయ :** షాబాద్ మండలం కుమ్మరిగూడ గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. డప్పు వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలతో గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ పోనేమోని శ్రీశైలం, ఉపసర్పంచ్ భరత్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో సుఖశాంతులు, సుభిక్షం నెలకొనాలని ప్రార్థించారు.వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# సైనిక్ పాఠశాలలో సీటు సాధించిన బానుప్రియకి ఘన సన్మానం

**వరంగల్, ఆగస్టు 2 , నేటి శుభోదయ :** ఆలిండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మేడ్చల్ జిల్లా యాదగిరిగుట్ట సైనిక స్కూల్ డిఫెన్స్ అకాడమీ,కల్లెడ ఆర్ డిఎఫ్, కాలేజ్ విద్యార్థిని మారపాక బానుప్రియ మంచి ప్రతిభ కనబరిచి సిటును సాధించినట్లు విద్యాసంస్థల అధినేత తెలిపారు. మొత్తం 300 మార్కులకు గాను ఆమె 2య25 మార్కులు సాధించినట్టు ఆయన వెల్లడించారు. బిఆర్ఎస్ నాయకులు విద్యార్థినికి సన్మానంఖిలా వరంగల్ మండలం దూపకుంట గ్రామానికి చెందిన మారపాక స్వర్ణలత-రాజీవ్ గాంధీ ప్రథమ పుత్రిక విద్యార్థిని భాను ప్రియ ఇటీవల సైనిక్ స్కూల్లో మంచి ప్రతిభ కనబరిచి సీటును సాధించడం పట్ల స్థానికులు నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ విషయం తెలుసుకున్న కేయు జాక్ చైర్మన్ కత్తేరల్లి దామోదర్ వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెంబిరి బాబు రావు,రైతు సమితి మండల మాజీ అధ్యక్షులు తరగల ప్రసాద్,సోషల్ మీడియా ఇంచార్జ్ బొజ్జ యువరాజు, మహేందర్, మారపాక మహేష్ వీరు ఆదివారం ధూపకుంట గ్రామానికి విచ్చేసి సైనిక్ పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థిని భానుప్రియను శాలువాతో ఘనంగా సత్కరించి అభి



నందించారు.ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ..కఠినమైన ప్రవేశ పరీక్షను సైనిక్ పాఠశాల పరీక్షల్లో అధిగమించి సీటు సాధించడం ఇతరులకు స్ఫూర్తిదాయకం అని ఆయన కొనియాడారు.విజయం ద్వారా విద్యార్థిని ఇటు తల్లిదండ్రులకు, అటు పాఠశాలకు మంచి పేరు తెచ్చారన్నారు.విద్యార్థినిని శాలువాతో సన్మానించి, మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అమృత మెస్‌ను సందర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, ఆగస్టు 2 , నేటి శుభోదయ :** ఖమ్మం విజయ డైరీ ఎదురుగా ఇటీవల నూతనంగా ప్రారంభించబడిన అమృత మెస్ యాజమాన్యం ఆహ్వానం మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం మెస్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా మెస్ యాజమాన్యం పువ్వాడ అజయ్ కుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం మెస్‌లోని వసతులు, నిర్వహణను పరిశీలించిన పువ్వాడ అజయ్ కుమార్, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమృత మెస్ మంచి పేరు సంపాదించి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# మంథని వాసికి అరుదైన గౌరవం

- **సమాజ సేవకు గుర్తింపుగా నల్మాసు ప్రభాకర్‌కు 'వైశ్య వైభవరత్న' బిరుదు**
- **స్వర్ణ కంకణంతో ఘన సత్కారం**
  **– హైదరాబాద్‌లో సన్మానం**

**మంథని, ఆగస్టు-02, నేటి శుభోదయ :** మంథని పట్టణానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్‌కు అరుదైన గౌరవం దక్కింది. సమాజ సేవలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆదివారం హైదరాబాద్‌లోని హరిహర భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 'వైశ్య వైభవ రత్న' బిరుదుతో పాటు స్వర్ణ కంకణం అందజేసి ఘనంగా సత్కరించారు.హైదరాబాద్‌కు చెందిన లలిత కళా సమాఖ్య (సామాజిక-సాంస్కృతిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రముఖుల సమక్షంలో ప్రభాకర్‌ను సన్మానించారు. గత రెండున్నర దశాబ్దాలుగా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి, సమాజ సేవకు, పలు సేవా కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న విశేష కృషిని గుర్తించి ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.నల్మాసు ప్రభాకర్ సామాజిక, సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో నిరంతరం చురుకుగా పాల్గొంటూ



సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని పలువురు వక్తలు కొనియాడారు. ఆయనకు ఈ పురస్కారం లభించడం వ్యక్తిగత గౌరవమే కాకుండా మంథని ప్రాంతానికే గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంథని ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, మిత్రులు నల్మాసు ప్రభాకర్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టిన అజ్మీర వీరన్న



**ఖమ్మం, ఆగస్టు2, నేటి శుభోదయ :** ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం పలువురు ప్రముఖులకు బిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న ఫ్రెండ్షిప్ బ్యాండ్ ను చేతులు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సీనియర్ జర్నలిస్టు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు చేతికి బ్రాండ్ ను కట్టి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భీమవరపు శ్రీనివాసరావు, వీరన్న లు మాట్లాడుతూ స్నేహం అనేది ఒకరు వచ్చాక ఒకరిని మర్చిపోవడం కాదని పేర్కొన్నారు. ఎంత దూరంలో ఉన్నా ఎంతమంది వచ్చినా మరిచిపోనిదే నిజమైన స్నేహం అని అన్నారు. కష్టాల్లో నడిచేదే నిజమైన స్నేహం అని అన్నారు. కల్మషాలకు తానివ్వకుండా కలిసిమెలిసి ముందుకు సాగేది నిజమైన స్నేహమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళం కంపెనీ అధినేత రాజేందర్ , ఫారెస్ట్ జిల్లా అధికారి శోభన్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్, బాలు నాయక్ ,మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్, రవి, గిరి తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- **బైక్ అదుపుతప్పి డివైడర్ చెట్టును ఢీకొట్టిన ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**

**షాబాద్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** వైషాబాద్ మండలం పోతుగల్ గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసుల కథనం ప్రకారం.. చేవెళ్ల మండలానికి చెందిన పుప్పాల నాగేష్ కుమారుడు పుప్పాల చరణ్ (19) బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం చరణ్ తన స్నేహితుడు ఎడ్ల సాతిక్ (19) తో కలిసి TG 07 AK 0140 నంబర్ గల ద్విచక్రవాహనంపై షాబాద్ వైపు నుంచి చేవెళ్ల వైపు వెళ్తున్నారు.ఈ క్రమంలో పోతుగల్ గ్రామ సమీపంలోకి రాగానే మోటార్‌సైకిల్ తీవ్ర అతివేగంతో అదుపుతప్పి నడిరోడ్డులోని డివైడర్‌పై ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన పుప్పాల చరణ్ రక్తమడుగులో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు బైక్ వెనుక కూర్చున్న ఎడ్ల సాతిక్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు షాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు ఉదయించే వయసులోనే బీటెక్ విద్యార్థి ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.



## కరాటే పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన మధుయాష్కి గౌడ్





**చంపాపేట, ఆగస్టు 2, నేటి శుభోదయ :** మద్ది కన్నన్ గౌడ్ ఆధ్వర్యంలో చంపాపేట లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ -2026 పోటీలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు రోజులపాటు నిర్వహించిన పోటీలలో భాగంగా విజేతలకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, సీనియర్ నాయకులు మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్, నాయకులు నరేష్ గుప్తా, జహంగీర్ బాబా గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, వేణు గౌడ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 22 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు...

- ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబాద్ 2003-2004 బ్యాచ్



**షాబాద్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** షాబాద్ మండల పరిధి లోని అన్మోల్ గార్డెన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) షాబాద్ చదువుకున్న 2003–2004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు యాదగిరి చారి, కుమారస్వామి, డేవిడ్ రెడ్డి, నర్సింలు, భాస్కర్ రెడ్డి, శ్రీశైలంతో పాటు అటెండర్ రాములు హాజరై పూర్వ విద్యార్థులను ఆశీర్వదించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేసి తమ కృతజ్ఞతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... గెట్ టుగెదర్ సమావేశాలు చిన్ననాటి స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయి. స్నేహమే బలం... ఐక్యతే జీవితానికి పునాది. జీవితంలో ఉద్యోగ, వ్యాపార, ఆర్థిక రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం వల్ల స్నేహితుల కష్టసుఖాలు తెలుసుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఇదే విధంగా గెట్ టుగెదర్ నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో 2003–2004 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య యువజన కార్యదర్శిగా రావికంటి సతీష్

- తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంలో చోటు



**మంథని, ఆగస్టు02, నేటి శుభోదయ :** మంథని పట్టణానికి చెందిన రావికంటి సతీష్‌కు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం లభించింది. హైదరాబాద్‌లోని లక్డికాపూల్ వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు, యువజన ప్రతినిధులు, ప్రముఖుల సమక్షంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సమాజాభివృద్ధి, యువత సంక్షేమం, సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.రావికంటి సతీష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులవడం పట్ల మంథని ప్రాంత ఆర్యవైశ్య సంఘ నాయకులు, వ్యాపారవేత్తలు, యువజన ప్రతినిధులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## గిరిజన రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సిపిఎం డివిజన్ కార్యదర్శిభూక్య వీరభద్రం డిమాండ్



**ఏన్కూర్, ఆగస్టు 2,నేటి శుభోదయ :** ఏన్కూరు మండల పరిధిలోని మూల పోచారం , రామనగర్ తండా, రంగాపురం తదితర పోడు రైతుల చెందిన పెండింగ్ బ్యాంకు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలి అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. ఆదివారం ఖమ్మం లో జరిగిన ఓ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను కలిసి గిరిజన రైతుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మూల పోచారం ,రామ్ నగర్ తండా, రంగాపురం తదితర గ్రామాలకు చెందిన పోడు గిరిజన రైతులు గతంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ద్వారా హక్కు పత్రాలపై తీసుకున్న పంట రుణాలు ఇప్పటివరకు పూర్తిగా మాఫీ కాలేదని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని పెండింగ్ లో ఉన్న రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం అటవీశాఖ తో సమన్వయం చేసి ఇప్పటికే మంజూరైన విద్యుత్తు లైనులకు వెంటనే క్లియరెన్స్ ఇచ్చి రైతులకు విద్యుత్ సౌకర్యం కలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోడు భూముల్లో సాగు కోసం రైతులు వేసుకున్న బోర్లకు ఐ టి డి ఏ ద్వారా విద్యుత్ సౌకర్యం మంజూరైన అటవీశాఖ అధికారులు మంజూరు ఇవ్వటంలో ఆటంకాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో అటవీ శాఖ తో సమన్వయం చేసి విద్యుత్తు లైను క్లియరెన్స్ ఇప్పించాలని ఆయన అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి గిరిజన పోడు రైతుల బ్యాంకు రుణమాఫీ తో పాటు బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని, వీటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు ఏర్పుల రాములు, రామ్మూర్తి, రంగమ్మ ,సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు చందు నాయక్ ,బానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్ లో గటాల ఊరేగింపు

**- కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్**

**రాజేంద్రనగర్,ఆగస్టు 2, నేటి శుభోదయ :** కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో ఉమ్మడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా ఆనవాయితి ప్రకారం లష్కర్ బోనాల రోజున హైదరాబాద్ బోనాలకు వారం ముందు కాటేదాన్ డివిజన్ పరిధి లోని బాబుల్ రెడ్డి నగర్ లో అమ్మవారి ఘటన ఊరేగింపు కార్యక్రమం రంగా రంగా వైభవంగా బజంత్రీలతో పోతురాజుల ఆటలతో అమ్మవారి ఘటాలను మల్లేష్ పోతురాజు తలపై పెట్టుకొని పోతురాజులు కిష్టప్ప రమేష్ బీరప్పలు ఆడుతుంటే చూసేవాళ్ళు మంత్రముగ్ధులై పోతారు అదేవిధంగా బాబుల్ రెడ్డి నగర్ లో ప్రతి వీధి తిరిగి అమ్మవారి ఆశీర్వాదాలు ప్రతి గడపకు చేరాలని ఉద్దేశంతో ఘటల ఊరేగింపును కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ తో పాటు జిహెచ్ఎంసి వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా,ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్,మల్లేష్,హనుమంతు,కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను,బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణ గుప్తా,కిషోర్,రవి,అశోక్ కుమార్,సోమ సందీప్,శేఖర్,శ్రీకాంత్,బాలరాజ్,బాలు,శ్రీశైలం,రవి,బొంబాయి రాజ్ కుమార్,సోను తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో ఘనంగా గౌండ్ల సంఘం బోనాలు

**-రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలతో ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన భక్తజనం**



**షాద్నగర్, ఆగస్టు 02, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో గౌండ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ కార్యక్రమాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది బోనాలతో మహిళల ఊరేగింపు వేడుకల్లో భాగంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకుని బోనాలను తలపై మోసుకుంటూ గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జైజైధ్వానాలతో గూడూరు గ్రామం మార్మోగింది. భక్తి పారవశ్యంలో శివసత్తుల విన్యాసాలు బోనాల వేడుకల్లో శివసత్తులు కుమార్ గౌడ్,లక్ష్మమ్మ భక్తి పారవశ్యంలో శిగాలు ఊగుతూ చేసిన విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారి దర్శనం కోసం గూడూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుఖశాంతులు పాడిపంటల సమృద్ధి కోసం ప్రత్యేక అర్చనలు, గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో గౌండ్ల సంఘం సభ్యులు బోనాల వేడుకల్లో పెండ్లి యాదయ్య గౌడ్,లింగం గౌడ్,రవీందర్ గౌడ్,మహేందర్ గౌడ్,జయేందర్ గౌడ్, రాఘవేందర్ గౌడ్,రాఘవేంద్ర గౌడ్, శ్రీకాంత్ గౌడ్,అరవింద్ గౌడ్,రాజేష్ గౌడ్,ప్రసాద్ గౌడ్‌తో పాటు గౌండ్ల సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు,చిన్నారులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## బండోనిగుడలో హై మాస్ట్ లైట్స్ ప్రారంభోత్సవం

- ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- సొంత నిధులతో మూడు హై మాస్ట్ లైట్స్ ఏర్పాటు









**షాద్నగర్, ఆగస్టు-02, నేటి శుభోదయ :** నందిగామ మండలం బండోనిగుడలో గ్రామంలో రెండు మరియు తుక్యా నాయక్ తండాలో ఒకటి మొత్తం మూడు హై మాస్ట్ లైట్లను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శనివారం రాత్రి నవీన్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన తన సొంత ఖర్చులతో మూడు హై మాస్ట్ లైట్లను ఇక్కడ ఏర్పాటు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిళ విట్టల్,బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,ఉపసర్పంచ్ మెగవత్ రాము నాయక్,నర్సపగూడ ఉపసర్పంచ్ సిద్దయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్,సాములయ్య, బండి మల్లేష్,జంగిలి కుమార్,బంటారం మల్లేష్ గౌడ్,అశోక్,గుండాల శ్రీను,బండోనిగూడ వార్డు సభ్యులు జలగూడెం శ్రీశైలం,బాగోల కుమార్,పట్నం రత్నం,జలగూడెం మహేందర్ గ్రామస్తులు బండ నరసింహ, ఇంటెంక అనంతయ్య, కసేరం మల్లేష్, పట్నం బలరాజ్, జెట్టా ఆర్.కె,మేగావత్ రవి, జె. శ్రీనివాస్, అత్తిన బలరాజ్,బండ రవి, జెట్టా మహేందర్,బండ కుమార్, బండ మల్లేష్, బండ శివానంద్ తదితరులు పాల్గొన్నారు..

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

సోమవారం | హైదరాబాద్
03 - 08 - 2026
www.netisubhodaya.com
శుభోదయ



# టిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నుంచి భారీ ఎత్తున చేరికలు





**మొయినాబాద్ , ఆగస్టు 2, నేటి శుభోదయ :** మొయినాబాద్ పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్, ముదిగొండ గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ పంచ జన్య విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, సిద్ధాంతాలు వచ్చి టిఆర్ఎస్ పార్టీలో అత్యధికంగా చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు ఆదివారం నాడు హైదరాబాద్ లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం మొయినాబాద్ మండలం పరిధిలో గల ఎనికేపల్లి, నాగిరెడ్డి కూడ,హిమత్ నగర్, అజీజ్ నగర్, గ్రామాల బీజేపీ,బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివ శంకర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ ల నాయకులను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీ ఆహ్వానించారు సందర్భంగా పార్టీల చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ తీసుకున్న పంచ జన్య పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అన్నారు, విద్యా, వైద్యం, ఉపాధి, వ్యవసాయం సామాజిక న్యాయం, ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదని కవితమ్మ తో సాధ్యపడిందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రూఫ్ సింగ్,టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులు ఫైమీద,టీఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి,ఆర్ విజయ్ భార్గవ్ రెడ్డి, ముదిగొండ గణేష్ యాదవ్, పి క్రాంతి, ఉషన్, విశాల్, పరమేష్, అక్షవ్, మధు సుధన్, సతీష్, మణికంఠ, ఉదయ్ కుమార్, రాజేందర్ కుమార్, విజవ్ కుమార్, చెందు, శరత్, ఉపేందర్, మోహన్, ముకేశ్ పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘనంగా పద్మశాలి సంఘం బోనాల ఉత్సవాలు

- ఉత్సవాల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్







**సంగారెడ్డి, ఆగస్టు 2, నేటి శుభోదయ :** సదాశివపేట పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.వేడుకల్లో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు మోసుకుంటూ భక్తి శ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రజలందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

- ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి
- నర్సప్పగూడలో వైభవంగా మహంకాలమ్మ బోనాల మహోత్సవం
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రె



**షాద్నగర్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో మహంకాల్లమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని,తెలంగాణ రాష్ట్ర విశిష్ట సంస్కృతికి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఆయన కొనియాడారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సిద్ధయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, కర్ణప్ప,శంకరయ్య,మల్లేష్, బంటరం క్రిష్ణ,గోపాల్,యాదయ్య, మహేందర్,సాయిలు,క్రిష్ణ,శ్రీనివాస్ బాలప్ప, రాములు, రాజు,యాదగిరి,కురుమ కులస్థులు,తదితరులు పాల్గొన్నారు

# ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల అవగాహన ర్యాలీ



**రాజేంద్రనగర్,ఆగస్టు02, నేటి శుభోదయ :** మణికొండలోని ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఆవశ్యకత,నీటి సంరక్షణ, వర్షపు నీటి సద్వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నీటిని వృథా చేయకుండా,వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేరేలా చేసి, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఉండేందుకు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.ర్యాలీలో పాల్గొన్న వారు ఈ క్రింది నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.జల సంరక్షణే–జన సంరక్షణ,నేటి నీటి బిందువులే–భవిష్యత్ అమృత ధారలు,నీటి పొదుపు–జీవన వెలుగు,ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత కట్టండి–కన్నీళ్లకు అడ్డుకట్ట వేయండి.ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్,వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శైలజ,మీనా ముత్యాలు,సిద్దప్ప,బీరప్ప,బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాల,ఉపేందర్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరై నీటి పొదుపు,నీటి సంరక్షణ,ఇంకుడు గుంతల నిర్మాణ ఆవశ్యకతపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త అన్నమయ్య ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని,ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని సూచిస్తూ పలు విలువైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఈసి డబ్ల్యూఎ అధ్యక్షుడు కుమ్మరి రమేష్,ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్.ఎస్.ఆచార్యులు,సహాయ కార్యదర్శి మనోజ్ కుమార్,కార్యనిర్వాహక కార్యదర్శులు అశోక్ కుమార్,సంతోష్ యాదవ్,కోశాధికారి ప్రేమ్ కుమార్,వసంత,సలహాదారులు శ్రీనివాస్,అజమతుల్లా,వేణుగోపాల్,కురుమూర్తి, శుభాని,సతీష్,ప్రసాద్,సత్తిరెడ్డి,ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెంటారెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు,సంఘసేవకుడు ఇక్బాల్,కాలనీ వాసులు,వయోవృద్ధులు రామానుజం,ప్రభుజీ,మహిళలు,యువత,బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.చివరగా,ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేరేలా చేయడం ద్వారా నీటి వనరులను కాపాడి,భావితరాలకు నీటి భద్రత కల్పిద్దామని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# తబితా ఆశ్రమంలో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

**- ఆశ్రమ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసిన మద్దెల దినేష్**




**మంథని/రామగుండం, ఆగస్టు-02, నేటి శుభోదయ :** రామగుండం నియోజకవర్గంలో "ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ" ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు ఆదివారం స్థానిక తబితా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి స్వయంగా కేక్ తినిపిస్తూ ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మద్దెల దినేష్ మాట్లాడుతూ, పిల్లలందరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా ఆశ్రమ నిర్వాహకుడు వీరేంద్ర నాయక్ చిన్నారులను సొంత పిల్లల్లా ప్రేమగా చూసుకుంటూ పెంచుతున్న తీరు అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో CPI జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేష్ కుమార్, AITUC సీనియర్ నాయకుడు ఎం.ఎ. గౌస్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై. లెనిన్ తదితరులు పాల్గొని చిన్నారులతో మమేకమయ్యారు. అనంతరం ఆశ్రమ పిల్లలు పాటలు, ఆటపాటలతో సందడి చేస్తూ ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

- కావాలి వీరఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అబిలాష్ రెడ్డి
- టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయండి
- టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ బేగరి రాజు అబిలాష్ రెడ్డి
- టిఆర్ఎస్ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్
- కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానిస్తున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్



**మొయినాబాద్,ఆగస్టు 2, నేటి శుభోదయ :** మొయినాబాద్ కేంద్రంగా పనిచేస్తామని చేరికలు.టిఆర్ఎస్ పార్టీ పంచ జన్య విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం, సిద్ధాంతాలు వచ్చి టిఆర్ఎస్ పార్టీలో అత్యధికంగా చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్ అన్నారు ఆదివారం నాడు హైదరాబాద్ లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం షాబాద్ మండలం చిన్న సోలిపేట్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కావాలి వీరఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అభిలాష్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్ , టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల ఇంచార్జి బేగరి రాజు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివ శంకర్ వారిని కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీ ఆహ్వానించారు సందర్భంగా పార్టీల చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ తీసుకున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అని అన్నారు,పంచ జన్య విద్యా, వైద్యం, ఉపాధి,వ్యవసాయం సామాజిక న్యాయం, ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదని అది కవితమ్మ తో సాధ్యపడిందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్ ప్రజాపతి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి,ఆర్ విజయ్ భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

## మణికొండలో శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారికి శాకాంబరి అవతారం అలంకరణ




**రాజేంద్రనగర్,ఆగస్టు 2, నేటి శుభోదయ :**
మణికొండ 127 డివిజన్ లో శ్రీ బీరప్ప మల్లన్న దేవాలయ ప్రాంగణంలో ఆషాడ మాసం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి శాకాంబరి అవతారం అలంకరణ చేయడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జైహింద్ రావు,కురుమ సంఘం అధ్యక్షులు చిలుకూరి బీరప్ప,ప్రధాన కార్యదర్శి వెంకటేష్,కోశాధికారి గణేష్,కమిటీ సభ్యులు ముత్యాలు,శ్రీరాములు (పెద్ద),యాదయ్య,బాబు,శంకర్,కృష్ణ,లక్ష్మణ్,ఆంజనేయులు,రమేష్,కిట్టు,యాదమ్మ,జంగమ్మ ,ఆలయ పూజారి నాగబాబు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడ మీరాలం కుంట ఆక్రమణల పై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి

### : బాలగొని సుమన్ గౌడ్



**ఘట్కేసర్, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ లోని అన్నోజిగూడ మీరాలం కుంట ను ఆక్రమిస్తున్న అక్రమార్కులపై అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగొని సుమన్ గౌడ్ డిమాండ్ చేశారు. అన్నోజిగూడ గ్రామం 87 సర్వే నెంబర్ లో విస్తరించి ఉన్న నాలుగు ఎకరాల పన్నెండు గుంటలలో విస్తరించి దాదాపు అరవై ఎకరాలకు సాగునీరు అందించిన మీరాలం కుంట ను మురికి కూపంగా మార్చిన ఘనత గత పాలకులదేనని సుమన్ గౌడ్ ఆరోపించారు. సమీపంలోని అపార్ట్మెంట్లు, కాలనీల నుండి మురుగునీటి ని నేరుగా మీరాలం కుంట లోకి వదలడం వల్ల కుంట లోని మంచి నీరు కలుషితం అయ్యి స్థానికులు అనారోగ్యం పాలు అవుతున్నారని సుమన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఘట్కేసర్ సర్కిల్ మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు మీరాలం కుంట మట్టి ని తొలగించి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని, లేనిపక్షం లో సమస్యల గురించి స్థానిక ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకునివెళ్తానని సుమన్ గౌడ్ హెచ్చరించారు.

## పేదలకు దుస్తులు, అబాగ్యులకు అన్నం,నీళ్లు

### - సామాజిక సేవకుడు లంకా



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** సహాయం చేయాలి అని మనసు వుంటే చాలు ఏదోకరకంగా ఎదుటి వ్యక్తి కి ఉపయోగపడదాం అంటారు. ప్రముఖ సంఘ సేవకులు (మధిర ఆశ మిత్ర )లంకా కొండయ్య. ప్రతి ఆదివారం సామాజిక సేవలో భాగంగా మధిర టౌన్, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన నిరుపేద వృద్ధులకు వారికీ నచ్చిన దుస్తులు పంపిణి, మధిర మెయిన్ రోడ్డు లో కవిత డ్రెస్సెస్ వద్ద దిగాలుగా కూర్చున్న మానసికముగా సరిగా లేని ఓ వ్యక్తికి భోజనం మంచి నీళ్లు, బట్టలు లంకా కొండయ్య చేతులు మీదుగా అందజేసీ మానవత్వం చాటుకున్నారు. ఇలా వివధ దాతలు ఇచ్చిన దుస్తులు నిరు పేదలకు అందిస్తున్న విషయం మధిర ప్రాంతం ప్రజలకు తెలుసు. ఇలా దుస్తులు అందించిన దాతలు ప్రముఖ ఆర్య వైశ్య మిత్రులు కవిత డ్రెస్సెస్ కోన మురళి, భార్గవ్ రైతు సోదరులు తన్నీరు చలపతి రావు, గుర్రం రాము ఇతర అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు వ్యాపార వేత్తలు వారి ఇంటిలో వున్న అదనపు దుస్తులు, పాతవంట పాత్రలు కొండయ్య గృహం వద్ద చేర్చ గా, అవి నిరు పేదలకు, అనారోగ్య బాధితులు సంచార జాతులు వారికి ఉచితంగా పంచి పెట్టి మాన వత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో లంకా సేవ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గంలో నేడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విస్తృత పర్యటన

- **ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్ ప్రారంభం**
- **కోకాకోలా పరిశ్రమ స్థల పరిశీలనతో పాటు వరుస అభివృద్ధి కార్యక్రమాలు**




**మంథని, ఆగస్టు-02, నేటి శుభోదయ :**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం రేపు మంథని నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేపట్టనున్నారు. విద్య, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి, వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఉదయం 9 గంటలకు మంథనిలోని శివకిరణ్ గార్డెన్‌లో మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'మన ఊరు–మన కోచింగ్ సెంటర్' ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు.అనంతరం ఉదయం 10 గంటలకు ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10.30 గంటలకు మంథని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, కోకాకోలా ఫ్యాక్టరీ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు.ఉదయం 11 గంటలకు బొక్కల వాగు అభివృద్ధికి సంబంధించిన ప్రజెంటేషన్‌లో కంపెనీ ప్రతినిధులతో కలిసి పాల్గొని ప్రతిపాదిత పనులపై చర్చించనున్నారు.ఉదయం 11.30 గంటలకు మంథని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నూతన డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని ప్రభుత్వ వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష చేపట్టనున్నారు.తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటు కోసం ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించనున్నారు.మంత్రి శ్రీధర్ బాబు పర్యటనతో మంథని ప్రాంతంలో విద్య, ఉపాధి, వైద్య సేవలు, పారిశ్రామిక పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై పురోగతి సాధించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## అనారోగ్యం నుంచి కోలుకుంటున్న వనమా విశ్వేశ్వరరావుకు మాజీ ఎంపీ నామ పరామర్శ

- **వైరాలోని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ ఎంపీ**
- **త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్ష**



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందిన అనంతరం స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు ఆదివారం వైరాలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు.ఈ సందర్భంగా వనమా విశ్వేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నామ నాగేశ్వరరావు, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు.––
– కొణతాలపల్లి సుబ్బారావు ని పరామర్శ అనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఉన్న కొణతాలపల్లి సుబ్బారావు నివాసానికి వెళ్లి సుబ్బారావుని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిష త్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మాజీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,మాదినేని దుర్గాప్రసాద్, వనమా చిన్ని, భాదవత్ బాలాజీ, పెరుమాళ్ల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, తిరుపతి శ్రీను, నుకల వాసు, నుకల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, కారేపల్లి రామకృష్ణ, రంగా సింహాద్రి, బాలాజీ, కొమ్మూరి కనకరత్నం, వేముల శివకృష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, యూఎస్‌కే ఖాసిం వెంకటేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, ఖాజా సైదులు, కొణతాలపల్లి సుజిత్,దరా క్రిష్ణా,కిషోర్ కేశ శ్రీనివాసరావు, నాళ్ల గంగాధర్, కాజా ప్రవీణ్ కుమార్, కోడుమూరు రవి, ఏదునురి శ్రీనివాసరావు, మెరంపుడి ప్రసాద్,వల్లభి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, మాదినేని లక్ష్మణ్, కోడుమూరు మోహన్, అకుల రాజు ఏలూరు నరసింహారావు, అదూరి ప్రేమ్, నార్వనేని నారాయణ, మాలోజి రాజేష్, కొలగాని దేవరాజు, తెల్లాకుల శ్రీనివాసరావు, ముచ్చింతల కృష్ణా, కోలకాని నాగేశ్వరరావు, పాగి నాగార్జున, యంద్రాతి గోపాలరావు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్పులు- ఫీజు రియంబర్స్ మెంట్ కై ఉద్యమించండి

### - విద్యార్థి లోకానికి బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి




**హైదరాబాద్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** స్కాలర్షిప్ లు– ఫీజు రియంబర్స్మెంట్ కై విద్యార్థి లోకం ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని బీసీ కార్యాలయం రాష్ట్ర కార్యాలయం లో బీసీ ముఖ్య నాయకులైన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పల్నాటి యాదయ్య, విజయుడు ఉపేంద్ర చారి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ స్కాలర్షిప్ లకు, ఫీజు రియంబర్స్మెంట్ కు నిధులు లేవని రాష్ట్ర ముఖ్యమంత్రి పదేపదే ప్రకటించడం బాధ్యతారాహిత్యమని, రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలల కాలం గడిచిందని ఈ 33 నెలల కాలంలో వివిధ పన్నుల రూపంలో ప్రభుత్వానికి 7 లక్షల కోట్ల రూపాయలు ఆదాయం సమకూరిందని, అలాగే నాలుగు లక్షల కోట్ల రూపాయలు వివిధ బ్యాంకుల నుంచి అప్పుగా తెచ్చారని మొత్తం 11 లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని, రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మంది చదువుకునే విద్యార్థులకు సంబంధించి కేవలం ఎనిమిది వేల కోట్ల రూపాయలు చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పడం బాధ్యతారాహిత్యం కాదా అని ప్రశ్నించారు. ఈ పథకానికి ఏటా రెండువేల కోట్లు కేటాయించినట్లయితే ప్రతి సంవత్సరం ఈ విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించినట్లయితే బకాయిలు ఇంతగా పెండింగులో ఉండేవి కావని లేదా ఆరు నెలలకు ఒకసారి ఒక వెయ్యి కోట్లు కేటాయించినా ఈ 8 వేల కోట్ల రూపాయల బకాయిలు పేరకపోయి ఉండేవని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అటక ఎక్కించటం బాధాకరమని ఆయన అన్నారు. విద్యార్థులను జైల్లో పెట్టడానికి రూపొందించిన జీవో నెంబర్ తొమ్మిది తక్షణమే రద్దు చేయాలని, ఎన్నికల సందర్భంగా నేటి పాలకులు నాటి ఎన్నికల సభలో హామీలు ఇచ్చిన విధంగా డిగ్రీ– పీజీ– ఇంజనీరింగ్ –ఫార్మసీ విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తిగా ఫీజులు భరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

### - ఏఐటీయూసీ నేత సీతామహాలక్ష్మి



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలంలో వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్ల ముఖ్య కార్యకర్తల సమావేశం కొణిజర్లలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏఐటియుసి శ్రామిక మహిళా ఫోరం ఖమ్మం జిల్లా నాయకురాలు సి హెచ్ సీతామహాలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పాఠశాలల్లో వెట్టిచాకిరి చేస్తున్న స్వీపర్లకు ప్రభుత్వం గుర్తింపునివ్వకుండా వేతనాన్ని వారి అకౌంట్లో వేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ ని చూస్తున్నప్పటికీ స్వీపర్ల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది కుటుంబ పోషణ స్వీపర్ల కు వచ్చే జీతం మీదనే ఆధారపడి ఉన్నదని అన్నారు. తక్షణమే స్వీపర్లకు గుర్తింపు ఇవ్వాలని వారి వేతనాన్ని వారి వ్యక్తిగత ఎకౌంట్లో జమ చేయాలని, విద్యా వ్యవస్థని కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశం కుప్పాల వెంకమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కమలమ్మ, సుధాకర్ శేషమ్మ, ఉమా, లింగమ్మ, నోకియా రేణుక తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు కీర్తిశేషులు సూరపనేని శేషు కుమార్

**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** చిరస్మరణీయుడు కీర్తి శేషులు సూరపనేని శేషుకుమార్ అని వ్యక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కీర్తిశేషులు సూరపునేని శేషు కుమార్ నాలుగవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల సంఘం ( టిఆర్ఎస్ఎంఎస్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు శేషు కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. శేషు కుమార్ బడ్జెట్ పాఠశాల లకు ఎంతో అండ దండగా ఉంటూ, వాటి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారు చిరస్మరణీయులను తెలిపారు. ఈ సందర్భంగా మేనేజ్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా ఇనుగంటి ప్రసాద్ రావు, కాకర్ల బాల ప్రసన్న భవిష్యత్తులో నైపుణ్యాలతో పాఠశాల నిర్వహణ అనే అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ నిర్వహణలో ముఖ్యంశాలు – మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలల నిర్వహణ, విద్యాబోధనలో తీసుకురావాల్సిన మార్పులపై పాఠశాలల కరస్పాండెంట్లకు ప్రత్యేక యాజమాన్య శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం పాఠశాలలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై ఈ కార్యక్రమంలో సమగ్రంగా చర్చించారు. --- శిక్షణలోని ముఖ్య అంశాలు, ఉపాధ్యాయుల నిలకడ ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు పాఠశాలలో సుదీర్ఘకాలం కొనసాగేలా మెరుగైన వాతావరణం, ప్రోత్సాహం అందించాలి. ఆధునిక బోధనా పద్ధతులు, దశాబ్దాల క్రితం




విజయాన్ని అందించిన పాత పద్ధతులకే పరిమితం కాకుండా, ప్రస్తుత మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నూతన బోధనా విధానాలను అలవర్చుకోవాలి.స్వేచ్ఛతో కూడిన క్రమశిక్షణ: పిల్లలపై బలవంతపు క్రమశిక్షణను రుద్దడం కంటే, బాధ్యతను గుర్తించేలా 'స్వేచ్ఛతో కూడిన క్రమశిక్షణ' అలవాటు చేయాలి.సమిష్టి నిర్ణయాలు, నిర్ణయాధికారం యాజమాన్యానికే పరిమితం కాకుండా, నిర్ణయ ప్రక్రియలో ఉపాధ్యాయులను, విద్యార్థులను భాగస్వామ్యులను చేయాలి.అపజయాల నుండి నేర్చుకోవడం: వైఫల్యం అనేది అంతం కాదు. ఓటమికి కుంగిపోకుండా, దానికి గల మూల కారణాలను అన్వేషించి, పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. తల్లిదండ్రుల భాగస్వామ్యం, పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యులను చేస్తూ, వారి అభిప్రాయాలు, సూచనలను నిరంతరం స్వీకరించాలి.ప్రాయోగిక విద్య, పాఠాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, వాస్తవ ప్రపంచంలోని సమస్యల పరిష్కారానికి విద్యార్థులు తమ జ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలో నేర్పించాలి. ప్రాజెక్టులు, కృత్యాల ద్వారా బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆత్మవిశ్వాసం పెంపొందించడం: విద్యార్థుల్లో భయం తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం అత్యంత ముఖ్యం.ఫలితం కంటే ప్రయాణమే ముఖ్యం: కేవలం మార్కులు,




ఫలితాల పైనే కాకుండా, నేర్చుకునే విధానం/ప్రక్రియ పై దృష్టి పెట్టాలి. సరైన విధానాన్ని అనుసరిస్తే ఆటోమేటిక్గా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు. ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన ప్రైవేటు కరస్పాండెంట్, ప్రైవేట్ అధ్యాపకుల కుటుంబాలకి చెరొక లక్ష రూపాయల చొప్పున ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర బాధ్యులు శివరాత్రి యాదగిరి, వివిధ జిల్లాల టిఆర్ఎస్ఎంఎ అధ్యక్షులు, కార్యదర్శులు ట్రెజరర్లు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, కార్యదర్శి నాయుడు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ నాసరయ్య, అడ్వైజర్ సంక్రాంతి రవికుమార్ ,ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర నాయకులు ఐ వి రమణ రావు, అడ్వైజర్ కేశ వీరన్న ,అసోసియేట్ ప్రెసిడెంట్ కె శశిధర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకరయ్య, సెక్రటరీ ప్రవీణ్ ,ఈసీ మెంబర్ ఇస్మాయిల్ ,ఖమ్మం జిల్లా వివిధ డివిజన్ల అడ్వైజర్లు ,అధ్యక్షులు, కార్యదర్శులు, ట్రెజరర్ పాల్గొన్నారు. పూర్వ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టిజిసిజిటిఏ)

# రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ కే కిరణ్ కుమార్ ఎన్నిక

**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టిజిసిజిటిఏ) రాష్ట్ర ఎన్నికలు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ క్లబ్ లో నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులు డా కే సురేందర్ రెడ్డి ప్యానెల్ తరుపున డా. కే కిరణ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ఖమ్మం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గంలో ఖమ్మం జిల్లా నుండి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి కి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి కి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి విజయ్ కుమార్, కార్యదర్శి సూరంపల్లి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి అవకాశం నుంచి




కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యుల యొక్క సమస్యల పరిష్కారంలో రాష్ట్ర కార్యవర్గంతో సమన్వయపరచుకుంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. డాక్టర్ కిరణ్ కుమార్ కి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకీరుల్ల, జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు, డా పి రవికుమార్, శ్యామలా దేవి, డా కుక్కల కార్తీక్, డా వి బ్రహ్మం, డా. బూరుగు శ్రీనివాస్, డా డి సుజాత, పల్ల శ్రీనివాస్, డా రవీందర్ రెడ్డి, డా ఎస్




శ్యాంప్రసాద్, డా. ఎస్ బాబు, డా.పూర్ణచంద్రరావు, సిహెచ్ మల్లేష్, రామ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి రమేష్, డా. బి వెంకన్న, కొండలరావు, అనురాధ, విద్యా ప్రవీణ, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఐఓసి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
అమెరికాలో జరిగిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసి) ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ అభివృద్ధి దిశను ప్రపంచ వేదికపై ఆవిష్కరించారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ', యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ ఐటీఐల ఆధునీకరణ వంటి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు.దేశంలోనే తొలిసారిగా 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం పోషకాహార బ్రేక్ఫాస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక క్రమశిక్షణను పునరుద్ధరించి ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగుల వేతనాలు చెల్లించడంతో పాటు రూ.1.20 కోట్ల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఆరు



గ్యారెంటీల అమలు, 'హైడ్రా' ద్వారా ఆక్రమణల నియంత్రణ, మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రెండో దశ విస్తరణ వంటి కార్యక్రమాలతో తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.తెలంగాణ పునర్నిర్మాణంలో అమెరికాలోని తెలుగు ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు.

## ఖమ్మం రూరల్ మండలంగూడూరుపాడు గ్రామంలో

# అల్లిక ఆధ్వర్యంలో పరామర్శ కార్యక్రమం

**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఖమ్మం రూరల్ మండలం, గూడూరుపాడు బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలువురు కుటుంబాలను ఆదివారం పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హర్షిణి డెవలపర్స్ అధినేత అల్లిక వెంకటేశ్వరరావు, గూడూరుపాడు బీఆర్ఎస్ యూత్ సభ్యులు, గూడూరుపాడు గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.తొలుత ఎస్సీ కాలనీలోని స్టాలిన్ ని పరామర్శించి, వారికి ధైర్యం చెబుతూ భరోసా కల్పించడం జరిగింది. అనంతరం నాలుగో వార్డుకు చెందిన లంజపల్లి నరేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.తదుపరి ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న బండి రవి ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే బండి గోపి, బండి గోపయ్య, కుర్రి సంగయ్య, గుజ్జర్లపూడి వెంకటేశ్వర్లు ని కూడా పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.



## మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో

# మాజీ ఎంపీ నామ సుడిగాలి పర్యటన

- పరామర్శలు, ఆశీర్వాదాలు, పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బుగ్గవీటి శ్రీధర్ తండ్రి, ప్రముఖ వైద్యులు డా. బుగ్గవీటి సమత మామయ్య, రిటైర్డ్ ఇంజనీర్ బుగ్గవీటి కోటేశ్వరరావు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆదివారం ఖమ్మం నగరంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నామ, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వర రావు వియ్యంకుడు, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రామనాథం, డా. గౌతమ్, కుటుంబ సభ్యులు, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్రావు, వాకదాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అటుపై చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజుతో కలిసి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. నర్సయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న నామ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తదుపరి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఇటీవల అనారోగ్యం నుంచి కోలుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం వైరా మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన కొణతాలపల్లి సుబ్బారావు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆపై మధిర పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుకలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి పాల్గొని పావన్ శివచంద్రను ఆశీర్వదించారు. చివరగా ఇటీవల తన మాతృమూర్తిని కోల్పోయిన మాజీ వార్డు కౌన్సిలర్ ధీరావత్ మాధవి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, మాజీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మాజీ జడ్పీటీసీ సామినేని హరి ప్రసాద్, మాజీ దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, బిక్కి కృష్ణప్రసాద్, రావూరి శ్రీనివాసరరావు, పల్లపోతుల వెంకటేశ్వర రావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరరావు, మోరంపూడి ప్రసాద్రావు, బంకా మల్లయ్య, వంకాయలపాటి లచ్చయ్య, మాదినేని దుర్గాప్రసాద్, వాకదాని కోటేశ్వరరావు, అబ్బూరి రామన్, వనమా చిన్ని, పెరుమాళ్ల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, తిరుపతి శ్రీను, నూకల వాసు,నూకల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, కారేపల్లి రామకృష్ణ, రంగా సింహాద్రి, రాయిడి భద్రయ్య, బాలాజీ, కొమ్మూరి కనకరత్నం, వేముల శివకృష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, యూఎస్కే ఖాసిం, వెంకటేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, ఖాజా సైదులు, కొణతాలపల్లి సుజిత్, దారా కృష్ణ, కిషోర్, కేశ శ్రీనివాసరావు, నాళ్ల గంగాధర్, ఖాజా ప్రవీణ్ కుమార్, కోదుమూరు రవి, ఏదునూరి శ్రీనివాసరావు, వల్లభి శ్రీనివాసరావు, పగడాల రవి, నంబూరి రామారావు, మాదినేని లక్ష్మణ్, కోడుమూరు మోహన్, ఆకుల రాజు, ఏలూరు నరసింహారావు, అదూరి ప్రేమ్, నార్వనేని నారాయణ, మాలోజి రాజేష్, కొలగాని దేవరాజు, తెల్లాకుల శ్రీనివాసరావు, ముచ్చింతల కృష్ణా, కోలకాని నాగేశ్వర రావు, పాగి నాగార్జున, యండ్రాతి గోపాలరావు, ముదిగొండ పుల్లయ్య పాల్గొన్నారు.








## నల్లగొండ నరసయ్యకు నివాళులర్పించిన ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ సారయ్య



**వరంగల్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో పీసీసీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లగొండ రమేష్ తండ్రి నల్లగొండ నరసయ్య శనివారం రాత్రి మరణించాడు.ఈ సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య తోపాటు ఆదివారం తిమ్మాపేటకు విచ్చేసి నల్గొండ రమేష్ ను కలిసి నరసయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు..అనంతరం నల్లగొండ రమేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,నరసయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈవిషాద సమయంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, తత్తరి లక్ష్మణ్, జన్ను రవి, డీసీసీ ఉపాధ్యక్షులు కూరతోట సదానందం, ప్రధాన కార్యదర్శులు గోరంటల రాజు, ధూపం సంపత్,ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కోదాటి అనిల్ కుమార్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి , నీటిపారుదల శాఖ విశ్రాంత డీఈ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్ కుమారస్వామి, బొలుగొడ్డు శ్రీనివాస్, మొలుగూరి విశ్వనాథం, ఎన్ఎస్‌యూఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మల సందీప్,కూచన ఏకాంబరం, రామ యాదగిరి, ఈటెల ఉమా మహేందర్, వెల్దండి లక్ష్మణ్, గిరి గిరి పుష్ప తదితరులు పాల్గొని నరసయ్య కి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పాత పాల్వంచలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశం, ప్రత్యేక పూజలు

**- పూజల్లో పాల్గొన్న 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశంతో పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకళ్యాణార్థం చేసే పూజలను ఆదివారం పూజారులు కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలు అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ముఖ్య అతిథి గా పాల్గొని పూజలు చేశారు. దేవాలయం నూతన ఇ.ఓ గా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పాత పాల్వంచ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఇ.ఓ గా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి ని సన్మానించిన కార్పొరేటర్ విమలాదేవి, పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నూతన కార్యనిర్వాహణాధికారిగా విజయలక్ష్మి ని బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం దేవాలయంలో నూతన ఇ.ఓ ను పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి శాలువా, బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకూరి భాగ్యలక్ష్మి , పావని నాగరాజు, కిలారి సుజాత, కంచర్ల విమల, పుల్లారెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్యకు ఘన నివాళి



**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన బత్తుల శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న , ధరావత్ వినోద్ ,నరేంద్ర. కారేపల్లి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాము సతీష్ ల తండ్రి లక్ష్మయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం దశ దిన కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మండల నాయకులు ధరావత్ వినోద్ కుమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నరేంద్ర, రామూర్తి కార్యక్రమానికి హాజరై ఘనంగా లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ శాసనసభలు లావుడియా రాములు నాయక్ ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు. ఎర్రబెలి శ్రీను బాబోత్ వీరన్న (చక్రం) రఘు, కోటి, భావుసింగ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాశీ పీఠాధిపతి చే ఈ నెల 13 తేదీన శ్రావణమాసం సందర్భంగా ఇష్ట లింగ మహా పూజ ఈ పూజా కార్యక్రమంలో వేలాది మంది పాల్గొనండి..!

**- వీరశైవ సమాజం చౌకీ మఠం అధ్యక్ష కార్యదర్శులు**

**సంగారెడ్డి, ఆగస్టు 2, నేటి శుభోదయ :** శ్రీమద్ జ్ఞానసింహాసనాధీశ్వర శ్రీ శ్రీ శ్రీ డా. చంద్రశేఖర శివాచార్య మహాస్వాముల శ్రావణ మాసం ధర్మ ప్రచార పర్యటన వివరాలు. 1 ఆగస్టు 12వ తేది రాత్రికి సదాశివపేటలో13 వ తేదీఉదయం. 7 గం. లకు ఇష్ట లింగ మహాపూజా. అనంతరం ఆశీర్వచన సందేశము.వివరాలకు.చీల మల్లన్న అధ్యక్షులు వీరశైవ సమాజము సదాశివపేట.తేది 13 ఆగస్టు మధ్యానం 2 గం లకు షాద్నగర్ .తేది 13వ తేదీ షాద్ నగర్ లో సాయంకాలము 5 గం లకు బసవేశ్వర విగ్రహం ఆవిష్కరణ.వివరాలకు . ఏ.బసవేశ్వర చైర్మన్ షాద్ నగర్ మున్సిపల్.తేది 13 రాత్రి వేదపాఠశాల యందు విడిది.తేది 14 ఉదయం ముంబై ప్రయాణం.తేది 16 నాడు అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ మహారాష్ట్ర వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొందురు.తేది 16 ముంబై నుంచి వారణాసి. శ్రీ జగద్గురువుల వారు శ్రావణ మాసం లో తమ పీఠము



లో అనుస్టానము చేయుదురు. శ్రీమద్ కాశీ జగద్గురువుల జన్మ దినోత్సవము తేది 24 ఆగస్టు నాడు కాశీ జంగమ వాడి మఠం నందు జరుగును.జగదేవ్ హిరేమట్

## కమ్యూనిజం అజరామరం

- ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించా
- కమ్యూనిస్టుల ఆవశ్యకత పెరుగుతోంది
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- అట్టహాసంగా ఖమ్మం రూరల్, తిరుమల పాలెం మండలాల సిపిఐ శిక్షణా తరగతులు





**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :**
సిపిఐ పార్టీ 100 ఏండ్ల చరిత్రలో అధికారం ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాడుతూ అజరామరంగా కొనసాగుతోందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలోని ముత్తగూడెం లోని అనుముల రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల సిపిఐ శిక్షణా తరగతులను నిర్వహించారు. తొలుత ముత్తగూడెంలో ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులకు అధికారంతో అవసరం లేదని బూర్జువా పార్టీలకు మాత్రమే అధికారం కావాలన్నారు. ఆ పార్టీలు అధికారం ఉన్నప్పుడు కనిపిస్తాయని అధికారం పోయిన తర్వాతికి కాలగర్భంలో కలిసిపోతాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు హక్కులు సాధించడంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇందులో ప్రధానంగా హక్కులు సాధించడంలో ప్రజల పక్షాన చట్టసభల్లో గల మెత్తెందుకు ఎంపీ ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. కానీ డబ్బు ప్రభావం పెరగడంతో కమ్యూనిస్టులు బలహీనపడ్డారని, కార్పొరేట్ శక్తులు బలపడి దేశాన్ని దోచుకుంటున్నాయన్నారు. అలాగే మతం ముసుగులో మోడీ ప్రజల మధ్య అవాంతరాలను సృష్టిస్తూ అధికారాన్ని అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. తామెప్పుడు మతంపై విమర్శలు చేయలేదని కేవలం కుల మత ఆంతర్యాలు లేని సమ సమాజ రూపాన చందాలని మాత్రమే కోరామన్నారు. మరి శ్రీరాముడి పేరుతో రాజకీయం చేస్తున్న మోడీ తన హయాంలోనే నిర్మితమైన అయోధ్యలో 14 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. వారికి మతం దేవుళ్ళ పట్ల ఎటువంటి ప్రేమ లేదని కేవలం అధికారకాంక్షం మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు ఆవశ్యకత పెరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకుని నడిపిస్తున్న ట్రంప్ కూడా కమ్యూనిస్టు భూతం ప్రపంచాన్ని ఆవహించబోతుందని పేర్కొన్నాడన్నారు. అలాగే ఢిల్లీ జంతర్ మంతర్ ఉద్యమ సాధాంతం విద్యార్థులు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే స్లొగన్స్ తోనే ముందుకు సాగారన్నారు. అలా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకు పోరాడారన్నారు. ఈ సందర్భంలో ఇంట్లో తల్లిదండ్రులతో ఒక్క చంప దెబ్బతిని వారు పోలీసులతో లాటి దెబ్బలు తిని ఎదురొడ్డి నిలబడ్డారన్నారు. కమ్యూనిస్టులు కూడా ఆ పోరాట పటిమ అవసరమని దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయుడిగా భాగం హేమంతరావు, ప్రిన్సిపాల్ గా సిద్ధినేని కర్ణ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గా ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మెదకంటి చిన్న వెంకటరెడ్డి, రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సింగ్ నరసింహారావు, ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు దంతాల బాలరాజు, లింగా వెంకటనారాయణ, సురేందర్, పగిళ్ల వీరభద్రం, యడ్లపల్లి శంకరయ్య , బూర నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, 28, 32 వార్డుల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖజానా శాఖలో పనిచేయడం ఎంతో సంతృప్తి ఇచ్చింది

**- జిల్లా ట్రెజరీ అధికారి వెంకటపల్లి సత్యనారాయణ**





**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఖజానా, అకౌంట్స్ శాఖలో 31 సంవత్సరాలుగా సుదీర్ఘ ప్రయాణం చేసి సర్వీస్ నందించి డిటిఓ మహబూబాబాద్ నందు డిటిఓ గా ఉద్యోగ విరమణ పొందిన వెంటపల్లి సత్యనారాయణ కి మహబూబాబాద్ లో ఖజానా శాఖా సిబ్బంది ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటపల్లి సత్యనారాయణ వివిధ హోదాలలో ట్రెజరీలో పనిచేస్తూ ఎంతో విలువైన సేవను అందించారని ట్రెజరీ డిపార్ట్మెంట్ కి సంబంధించి ఖజానా చరిత్ర – పరిణామాలు పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమని ఇది ఉద్యోగులకు ట్రెజరీ చరిత్రను తెలుసుకోవడానికి మరియు ఆచరణలలో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మహబూబాబాద్ పురుషోత్తం, ఖమ్మం టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రఫీ, షేక్ ఖాజా మియా, బానోత్ దస్రు ఎన్. వి. కృష్ణారావు జి శ్రీనివాస్ రామకృష్ణ షరీఫ్ బాబా దుర్గాప్రసాద్ టి వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు ప్రసన్నకుమార్ శారద సునీత ఉదయ భాస్కర్ సాగర్ కృష్ణ యాదవ్ రామకృష్ణ వెంకన్న రమేష్ సుందర్ రవిచంద్ర, ప్రవీణ్ రవీంద్ర బాబు ప్రసన్న కుమార్ రాజా సాహెబ్ సాయి ప్రవీణ్ వెంకటేశ్ యాదవ్ పృథ్వి కోలా వెంకటేశ్వర్లు మధిర వెంకటేశ్వర్లు ఫణిరాజకుమార్ విజయకుమార్ సౌజన్య జ్యోతి రమణ పద్మావతి శైలజ ఉమ్మడి ఖమ్మం జిల్లా గెజిటెడ్ అధికారులు, టీఎన్జీవోస్, పెన్షనర్స్ అసోసియేషన్స్, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, ఖమ్మం జిల్లా ఖజానా కార్యాలయం సిబ్బంది కొత్తగూడెం జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది మహబూబాబాద్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొని సార్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేపై రాకపోకలకు గ్రీన్ సిగ్నల్

- దేవరపల్లి రహదారిపై ప్రయాణించిన మంత్రి తుమ్మల
- నితిన్ గడ్కరీ అనుమతితో సాకారమైన ప్రాజెక్టు
- రూ.3,573 కోట్లతో నిర్మాణం పూర్తి
- హైదరాబాద్ నుంచి ఉత్తరాంధ్ర, పశ్చిమ బెంగాల్‌కు నేరుగా అనుసంధానం
- ప్రయాణ సమయం సగానికి తగ్గింపు
- ఆరు గంటల నుంచి రెండున్నర గంటల్లో
- రైతులు స్థానికలకు ఉపాధి రవాణా వరం
- 2017 నుంచి నిరంతర పర్యవేక్షణ
- ఫలించిన మంత్రి తుమ్మల కృషి







**ఖమ్మం, ఆగస్టు 2, నేటి శుభోదయ :** తెలుగు రాష్ట్రాల ప్రజలు దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైటెక్ హైవేపై రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదంతో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా దేవరపల్లి రహదారిపై ప్రయాణించి పరిస్థితిని పరిశీలించారు. తెలంగాణ తొలి రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి తుమ్మల చిరకాల స్వప్నం ఎట్టకేలకు నెరవేరింది. మంత్రి తుమ్మల ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 1న అధికారులు రాకపోకలకు అనుమతించారు. అనధికారికంగా ప్రజల రాకపోకలు కొనసాగడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఈ రహదారిపై ప్రయాణించడం విశేషం.--- తుమ్మల కృషి ఫలితం: 2017 నుంచి నిరంతర పర్యవేక్షణకేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుమతి మంజూరు చేయగా, అప్పటి కేంద్ర రహదారుల కార్యదర్శి గిరిధర్ (ఐఏఎస్) సహకారంతో 2017లోనే డీపీఆర్ సిద్ధం చేయించి, 2018 నాటికే భూసేకరణ పూర్తి చేయించడం ద్వారా మంత్రి తుమ్మల ఈ ప్రాజెక్టుకు వేగం అందించారు. టెండర్ల దశ నుంచి పనుల పూర్తి వరకూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ధ్వంసలాపురం, కల్లూరు, వేంసూర్ వంటి కీలక ప్రాంతాల్లో కొత్త ఎగ్జిట్ పాయింట్ల మంజూరుపై ప్రత్యేకంగా కృషి చేసి సాధించారు. దీనిపై స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.--- రూ.3,573 కోట్లతో నిర్మాణం, 165 కి.మీ. పొడవుభారత్‌మాల ఎకనామిక్ కారిడార్ పథకం కింద నిర్మించిన ఈ రహదారి తెలంగాణలోని ఖమ్మం జిల్లా తల్లంపాడు వద్ద ప్రారంభమై, ఏపీలోని రాజమండ్రి సమీపంలోని దేవరపల్లి వద్ద (జాతీయ రహదారి–16పై) ముగుస్తుంది. మొత్తం 165 కిలోమీటర్ల పొడవులో – తెలంగాణలో 90 కి.మీ., ఏపీలో 75 కి.మీ. మేర ఈ రహదారి విస్తరించి ఉంది.ఈ మార్గం అందుబాటులోకి రావడంతో హైదరాబాద్–రాజమండ్రి–విశాఖపట్నం మధ్య ప్రయాణికులు విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. తద్వారా సుమారు 56 కిలోమీటర్ల దూరం, సూర్యాపేట నుంచి చూస్తే దాదాపు 100 కిలోమీటర్ల దూరం ఆదా అవుతుంది. గతంలో సూర్యాపేట నుంచి విజయవాడ మీదుగా రాజమండ్రి చేరుకోవాలంటే 4–6 గంటలు పట్టేది కాగా, కొత్త హైవేతో కేవలం రెండున్నర గంటల్లోనే గమ్యం చేరుకోవచ్చు. ఈ కారిడార్ ద్వారా ఏపీలోని ఏడు జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర, పశ్చిమ బెంగాల్, కలకత్తా వరకూ నేరుగా అనుసంధానం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.--- తెలుగు రాష్ట్రాల్లోనే తొలి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేఈ రహదారి తెలుగు రాష్ట్రాల్లోనే తొలి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవేగా ప్రత్యేకత సంతరించుకుంది. నిర్ణీత ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద మాత్రమే ప్రవేశం కల్పిస్తూ, ప్రతి 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేశారు. ప్రయాణించిన దూరాన్ని బట్టి టోల్ వసూలు చేసే 'క్లోజ్డ్ టోలింగ్ సిస్టం'ను అందుబాటులోకి తెచ్చారు.భద్రత కోణంలో ఐదు చోట్ల అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఏటీఎంఎస్), ప్రతి 2 కిలోమీటర్లకు 360 డిగ్రీల సీసీ కెమెరాలు, సోలార్ దీపాలు, ప్రతి 5 కిలోమీటర్లకు ఎమర్జెన్సీ ఓపెనింగ్‌లు ఏర్పాటు చేశారు. అతివేగం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను ఏఐ కెమెరాలు గుర్తించి నేరుగా చలాన్లు జారీ చేస్తాయి. ప్రతి 50 కిలోమీటర్లకు 5 ఎకరాల విస్తీర్ణంలో హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్‌ల వంటి సదుపాయాలు కల్పించారు. క్యూఆర్ కోడ్ ద్వారా సమీప పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్ వివరాలు తెలుసుకునే వెసులుబాటు కూడా ఉంది. గరిష్ఠంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వీలుంది.--- రైతులకు, స్థానికులకు వరంపచ్చని పంట పొలాల మధ్య నుంచి సాగే ఈ రహదారి ప్రయాణికులకే కాక రైతులు, స్థానికులకు కూడా ఎంతో ఉపయోగపడనుంది. ఈ ప్రాజెక్టు వెంబడి ఉన్న ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌలభ్యం, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 2017లో ప్రతిపాదన రూపొందిన ఈ ప్రాజెక్టు అన్ని అడ్డంకులను అధిగమించి నేడు పూర్తిస్థాయిలో సాకారమైంది. ఈ హైవే అందుబాటులోకి రావడంతో ప్రయాణ సమయం, వ్యయం ఆదా కావడమే కాక, తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఆర్థిక, రవాణా బంధాలు మరింత బలోపేతం కానున్నాయని అధికారులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు.--- "నా ప్రయత్నాలు ఫలించాయి" : మంత్రి తుమ్మలఈ ప్రాజెక్టు కోసం తాను వేసిన ప్రతి అడుగూ ఫలించిందని, దశాబ్ద కాలంగా పడిన శ్రమ ఈ రోజు కళ్లెదుటే సాకారమైందని మంత్రి తుమ్మల పేర్కొన్నట్లు తెలుస్తోంది. దేవరపల్లి రహదారిపై స్వయంగా ప్రయాణించి పరిస్థితులను పరిశీలించిన ఆయన, తాను మొదలుపెట్టిన ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా విజయవంతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని, ఇది కేవలం ఒక రహదారి కాదని, తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ మధ్య శాశ్వత అనుబంధానికి వారధి అని వ్యాఖ్యానించారు.

# గగన్ పహాడ్ బస్తీలో ఘనంగా పోచమ్మ,మైసమ్మ బోనాలు







**రాజేంద్రనగర్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** ఆషాఢ మాస సందర్భంగా రాజేంద్రనగర్ పరిధిలోని గగన్ పహాడ్ బస్తీలో పోచమ్మతల్లి,మైసమ్మతల్లి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా,కన్నుల పండువగా నిర్వహించారు.ఆదివారం ఉదయం నుంచే బస్తీ అంతా పండుగ శోభను సంతరించుకుంది.బస్తీలోని మహిళలు సంప్రదాయ పట్టుచీరలు,నగలతో అలంకరించుకుని తలపై బోనాలు ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.డప్పు చప్పుళ్లు,బజంత్రీల మేళం మధ్య ఊరేగింపు సాగింది.పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు,యువకుల కేరింతలతో వాతావరణం భక్తిమయమైంది.దారిపొడవునా భక్తులు నీళ్లు,పూలుచల్లి అమ్మవారికి స్వాగతం పలికారు.ఆలయం వద్దకు చేరుకున్న భక్తులు పోచమ్మతల్లి,మైసమ్మతల్లికి బోనాలు,నైవేద్యాలు సమర్పించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,కుంకుమార్చనలు నిర్వహించారు.భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని అమ్మవార్ల ఆశీర్వాదం పొందారు.పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ క్యూలైన్ లో నిలబడి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఏటా గ్రామంలో ఈ బోనాల వేడుకలను అత్యంత నిష్ఠతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,గ్రామస్తులందరూఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు చెప్పారు.ప్రభుత్వం బోనాల సందర్భంగా భక్తులకు తాగునీరు,వైద్యం,పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని శీలం తిరుపతిరెడ్డి కోరారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు,యువకులు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.సాయంత్రం వరకు భక్తి గీతాలు,డప్పులతో వాతావరణం మారుమోగింది.

# పిఎసి చైర్మన్ గాంధీని కలసి శ్రీ రామ్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారం కై వినతి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 2, నేటి శుభోదయ :** కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ శ్రీ రామ్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ అద్వర్యంలో ఆదివారం రోజు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసి అమ్మవారి గుడి నిర్మాణం గురించి మరియు వాటర్ సమస్య గురించి వివరించడం జరిగింది. వారు వెంటనే వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ తో మాట్లాడి రోజు మార్నింగ్ టైంలో నీటి విడుదల చేయాలని అలాగే కొద్దిగా సమయం పెంచాలని చెప్పడం జరిగింది. అమ్మవారి గుడి గురించి ప్రత్యేకంగా చర్చిద్దామని చెప్పారు కాలనీ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున రావడం జరిగింది వారికి పేరుపేరునా బలరామ్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్జాతీయ స్నేహితులదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న దోనేపూడి రమాదేవి.

**మియాపూర్, ఆగస్టు 2, నేటి శుభోదయ :** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని మియాపూర్ డివిజన్ లో ఘనంగా నిర్వహించిన ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు దోనేపూడి రమాదేవి.గత 20 సంవత్సరాలుగా కలసి మెలసి ఉన్న మహిళామణులు అందరము అందంగా, ఆనందంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం చాలా చాలా ఆనందంగా ఉందన్నారు. కష్టంలో, సుఖంలో, మేమంతా కలిసి ఒకరికి ఒకరు అండగా ఉంటామని ఆమె తెలిపారు, మాకు అందరికి స్నేహం విలువలు తెలుసు అని, అందుకే మా అందరి జీవితాల్లో స్నేహం అనే వెలుగులు నింపుకున్నామని చెప్పారు. ప్రతి మనిషికి జీవితంలో ఎంతో కొంత మంది మంచి స్నేహితులను సంపాదించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 100 మంది మహిళలు, పిల్లలు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో గాయత్రి, రాజేశ్వరి, పద్మశ్రీ, దోనేపూడి మంజుల , సింధూర , మాధురి , ఉష , శాంతి, భవాని, మరియు అనేక మంది మహిళా మణులు మరియు పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు, అలాగే కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి

# గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు

- మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయాన్ని కొనసాగించాలి
- కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి



**షాద్ నగర్, ఆగస్టు 02, నేటి శుభోదయ** గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు బోనాల పండుగ సందర్భంగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు మాట్లాడుతూ గ్రామదేవతలను కొలవడం బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు ప్రజలంతా సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు భక్తి ఐక్యత ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి పండుగలను ప్రతి ఒక్కరూ కలిసి ఘనంగా నిర్వహించాలని సూచించారుబోనాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తులతో సందడి నెలకొంది మహిళల బోనాల ఊరేగింపులు పోతురాజుల నృత్యాలు డప్పు చప్పుళ్లతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది యువత మహిళలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మల్లాపురం సర్పంచ్ నరసింహారెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెండ్లిమడుగు రాజు గౌడ్,గూడూరు మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, గుండు ఆంజనేయులు ముదిరాజ్,గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, గుండు సురేష్,గుండు రవికాంత్, పి లింగం గౌడ్, సుధాకర్ రెడ్డి, పి కుమార్ గౌడ్,మంగలి శ్రీనివాస్,మల్లాపూర్ వార్డ్ నెంబర్ జలంధర్ రెడ్డి,బ్యాగరి పోచయ్య దశరథ నాయక్

## శంషాబాద్ రెడ్డి బస్తీలో అంగరంగ వైభవంగా గటాల ఊరేగింపులో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు





**రాజేంద్రనగర్,ఆగస్టు2, నేటి శుభోదయ :** శంషాబాద్ రెడ్డి బస్తీలో అంగరంగ వైభవంగా గటాల ఊరేగింపును మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి నిర్వహించిన దానికి అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగళరం గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగిందన్నారు.అనంతరం గటాల ఊరేగింపులో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.అనంతరం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి అమ్మవార్లకు బోనం సమర్పించడం జరిగింది అన్నారు.

## కొత్తపేటలో అగ్రసేన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభం







**నాగోల ఆగస్టు,2, నేటి శుభోదయ :** నగరంలోని దిల్‌సుఖ్‌నగర్–కొత్తపేట ప్రాంతంలో అగ్రసేన్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 14వ శాఖను ఆదివారం నాడు ఘనంగా ప్రారంభించారు.ఈ నూతన శాఖను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావధి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో అగ్రసేన్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తన సేవలను విస్తరిస్తోందని తెలిపారు.వినియోగదారులకు నమ్మకమైన, వేగవంతమైన మరియు పారదర్శకమైన బ్యాంకింగ్ సేవలను అందించడంలో ఈ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కొత్తగా ప్రారంభమైన ఈ శాఖలో 24x7 ఏటీఎం సౌకర్యం, సేఫ్ డిపాజిట్ లాకర్లు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, పొదుపు మరియు రుణ సేవలు అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు తెలిపారు.స్థానిక ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సీఏ నవీన్ కుమార్ అగర్వాల్ (సీనియర్ వైస్ చైర్మన్), సురేష్ కుమార్ అగర్వాల్ (వైస్ చైర్మన్),నారాయణ్ దత్ (బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ చైర్మన్), డైరెక్టర్ల బోర్డు సభ్యులు, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు, జనరల్ మేనేజర్ & సీఈఓ సి.వి. రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆనంద్ అగర్వాల్, బ్రాంచ్ మేనేజర్ జ్యోతి రాఠీ, పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**సికింద్రాబాద్; ఆగస్టు, 2, నేటి శుభోదయ :** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించారు.ముఖ్యమంత్రి గారితో పాటు మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు లష్కర్ బోనాల జాతరలో పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురవాలి

- గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు
- పాడిపంటలు పుష్కలంగా పండాలి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి
- గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా
- గ్రామదేవతకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు



**షాద్ నగర్, ఆగస్టు 02, నేటి శుభోదయ :** గ్రామదేవత అమ్మవారి కృపాకటాక్షాలతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని గూడూరు సర్పంచ్ ఉప్పల దయనంద్ గుప్తా ఆకాంక్షించారు బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు తయారు చేసి అమ్మవారికి సమర్పించడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు అమ్మవారి పండుగను పురస్కరించుకుని భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు తలపై బోనాలను ఎత్తుకుని మంగళహారతులు డప్పు చప్పుళ్ల నడుమ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ప్రత్యేక అభిషేకాలు పూజలు హారతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయం పరిసర ప్రాంతాలు భక్తుల సందడితో కళకళలాడాయి అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది చిన్నారులు మహిళలు యువత వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలి వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ ఏడాది మంచి వర్షాలు కురవాలని భక్తులు ప్రత్యేకంగా అమ్మవారిని ప్రార్థించారు సమయానుకూలంగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు వాగులు జలకళను సంతరించుకోవాలని భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి నీటి కొరత లేకుండా ఉండాలని ఆకాంక్షించారుఅమ్మవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాల్లో పచ్చని పంటలు కళకళలాడాలి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించి వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలి ప్రతి ఇంటా సుఖసంతోషాలు ఆరోగ్యం ఐశ్వర్యం నెలకొనాలి అని భక్తులు కోరుకున్నారు. మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు గ్రామదేవతలను కొలవడం బోనాలు సమర్పించడం ద్వారా గ్రామానికి అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని ప్రజల విశ్వాసమని తెలిపారుపండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది భక్తుల రాకతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి ఆశీస్సులతో అన్నదాతకు అండగా నిలవాలి రైతు బాగుంటేనే గ్రామం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని పలువురు పేర్కొన్నారు అందుకే అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల కష్టాలు తొలగాలని పంటలు మంచి దిగుబడులు ఇవ్వాలని కోరుకున్నారు రైతుల కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం ఏర్పడి వారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కే సిద్ది గౌడ్,వార్డు సభ్యులు మైలారం దేవేందర్,మల్లేష్,రాజు గౌడ్,గుండు సురేష్,బెస్త కృష్ణ,డీలర్ రాజు,సాకలి జంగయ్య,మంగళ శ్రీనివాస్, పి శ్రీకాంత్ గౌడ్,మున్నూరు కుమార్,గుండు శివరాజ్, కృష్ణ, మున్నూరు మహేందర్,మధుసూదన్ రెడ్డి,గుండు రవికాంత్,

## శంషాబాద్,మైలర్ దేవ్ పల్లిలో ఘనంగా బోనాల వేడుకలో అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్









**రాజేంద్రనగర్,ఆగస్టు2, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ అయిన ఆషాఢ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం,శంషాబాద్ సర్కిల్,మైలర్ దేవ్ పల్లి పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు.ఈ ఉదయం వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన,అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, ఆలయ కమిటీ సభ్యు లు, పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన అభివృద్ధి పనులను కూల్చివేస్తారా?

- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- నేను చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచింది : పువ్వాడ





**ఖమ్మం, ఆగస్టు2, నేటి శుభోదయ :** ఖమ్మం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా, అనంతరం మంత్రిగా పనిచేసిన కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిర్మించిన ప్రజా ఉపయోగకర నిర్మాణాలను కూల్చివేయాలనే ప్రయత్నం జరుగుతోందా అని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల ఆనవాళ్లను చెరిపివేయాలనే ప్రయత్నం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్నారని పువ్వాడ ఆరోపించారు. అయితే ప్రజల గుండెల్లో నిలిచిపోయిన అభివృద్ధి చరిత్రను ఎవరూ చెరిపి వేయలేరని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం నగర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మున్నేరు చెక్‌డ్యాం, సమీకృత జిల్లా కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్ కార్యాలయం, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, ఐటీ హబ్, గోళ్లపాడు ఛానల్, ఆధునిక బస్‌స్టాండ్‌తో పాటు అనేక మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇటువంటి అభివృద్ధి కట్టడాలను కూడా కూల్చివేస్తారా? అని పువ్వాడ ప్రశ్నించారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని విమర్శించారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేశామని చెబుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గంలోని ఏ గ్రామంలో వంద శాతం రుణమాఫీ జరిగిందో ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని, ఆ పాలన విలువ ఇప్పుడు ప్రజలకు మరింత స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బీఆర్ఎస్‌కు ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు.ఖమ్మం నియోజకవర్గంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా దెబ్బతిని అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చెత్త సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసనలు వెదజల్లుతున్నాయని విమర్శించారు. రైతులు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతుండగా, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.ఖమ్మం నగరంలో తుమ్మల పాలనలో అవినీతి, అక్రమాలపై వార్తలు వెలువడుతున్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం అధికార పార్టీ అసహనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదని, ప్రజలే అంతిమ నిర్ణేతలని, తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620